# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 327 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.26.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సీ ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## 14 ఏళ్లుగా పెండింగ్‌లోనే ఘట్కేసర్ ఫ్లైఓవర్ ఎట్టకేలకు నిధులు మంజూరు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 25

గత 14 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఘట్కేసర్ ఫ్లై ఓవర్ పనులు ఇకపై శరవేగంగా ముందుకు సాగనున్నాయి. అయితే, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం ఉదయం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని డిప్యూటీ సీఎంకు మాజీ మంత్రి మల్లారెడ్డి వినతిపత్రం సమర్పించారు. అయితే, మల్లారెడ్డి వినతిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## త్వరలో సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రివర్గ విస్తీర్ణం?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 25

సీఎం రేవంత్ రెడ్డి,ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ మంత్రివర్గ విస్తరణపై చర్చ తెరపైకి వస్తుంది. తాజాగా సోమవారం సాయంత్రం సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌లు ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో వీరు సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రవ్యవ హారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా పాల్గొన్నారు. మంత్రివర్గ విస్తరణ ప్రధాన అజెండాగా సమావేశం జరిగినట్లు తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్‌లో కొలువుదీరిన తర్వాత.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్య తలు తీసుకోగా..ఆయనతో పాటు మరో 11 మంది మాత్రమే మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ మంత్రివర్గంలో మ్పొత్తం 18 మంత్రి పదవు లకు ఛాన్స్ ఉండగా. ఆరు ఖాళీలు ఉన్నాయి. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి వద్ద కీలకమైన హెూంశాఖతో పాటు మునిసిపల్ అడ్మిని స్ట్రేషన్ / అర్బన్ డెవలప్ మెంట్, విద్య, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖలు ఉన్నాయి. సర్కార్ కొలువుదీరి ఏడాదిన్నర గడిచినా.. ఆరు ఖాళీలను భర్తీ చేయలేదు. ఈ నేప థ్యంలో ఆయా శాఖలను కొత్త మంత్రులకు అప్పగిం చేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ప్రస్తుతానికి నలుగురికి మంత్రి పదవులు ఇచ్చి ఆ తర్వాత మరో ఇద్దరిని తీసుకోనున్నట్లు సమా చారం. అయితే మంత్రి పదవుల రేసులో చాలా మంది సీనియర్ ఎమ్మెల్యే లు ఉన్నా.. ప్రముఖంగా కొందరి పేర్లు మాత్రమే వినిపిస్తున్నాయి. కుల, సామాజిక, రాజకీయ సమీకరణ నేపథ్యంలో కొత్తవారికి మంత్రి పదవులు కట్టబెట్టనున్నట్లు విశ్వసనీ య వర్గాల సమాచారం. తెలంగాణ బలమైన ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. ఆయన్ను మంత్రి వర్గంలోకి తీసుకుంటామ ని.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయనకు బెర్త్ కన్ఫార్మ్ అయినట్లు తెలిసింది. ఇక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కూడా మంత్రివర్గంలో చోటు కల్పించనున్నట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు



ఆయన బీజేపీలో ఉండగా.. మంత్రివర్గ హామీ తోనే పార్టీలో చేరినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్న విషయం తెలిసిందే. చెన్నూరు ఎమ్మెల్యే జి. వివేక్‌ను సైతం మంత్రి వర్గంలోకి తీసుకోనున్నట్లు తెలిసింది. ఆయన కూడా మంత్రి పదవి ఆఫర్‌తోనే బీజేపీ నుంచి కాంగ్రెస్ గూటికి చేరినట్లు తెలిసింది. ఆ హామీ మేరకు ఆయనకు పదవి పక్కా అనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ఒక్కరికి కూడా మంత్రి వర్గంలో స్థానం కల్పించలేదు. దీంతో జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవా లని భావిస్తున్నారట. ఈ మేరకు సీఎం అధిష్ఠానం వద్ద ఆయన పేరును ప్రతిపాదించినట్లు తెలిసింది. కాగా, ఏఐసీసీ పెద్దలతో భేటీ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడా రు. మంత్రి వర్గం విస్తరణపై చర్చ జరిగిందని.. త్వరలో నే భర్తీ ఉంటుందన్నారు. ఉగాది లేదా అంతకన్నా ముందే పదవుల భర్తీకి ఛాన్స్ ఉన్నట్లు ఆయన ఇండైరెక్ట్‌గా హింట్ ఇచ్చారు

## సురేఖను తప్పించి విజయశాంతికి కాంగ్రెస్‌లో సంచలనం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 25

తెలంగాణలో క్యాబినెట్ విస్తరణలో భాగంగా కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు చేస్తున్న హై కమాండ్.. సీఎం రేవంత్ రెడ్డి డిప్యుటీ సీఎం భట్టిలతో చర్చలు జరిగింది. సుదీర్ఘ చర్చల తరువాత కొత్తగా నలుగురు ఎమ్మెల్యేకు మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, విజయశాంతి, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, వాకిటి శ్రీహరి పేర్లను హై కమాండ్ దాదాపు ఖరారు చేసింది. ఇందులో నలుగురు వ్యక్తులకు మంత్రి పదవి, ఇద్దరు వ్యక్తులకు డిప్యుటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి పేర్లు మంత్రులుగా దాదాపు ఖరారయ్యాయి. ఇక ఇప్పటికే ఉన్న మంత్రి వర్గం నుంచి ఇద్దరు మంత్రులకు ఉ ద్వాసక కల్పించే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పేర్లు ప్రముఖంగా వినిస్తున్నాయి. వీళ్లిద్దరినీ మంత్రి పదవి నుంచి తొలగించి వీళ్ల స్థానంలో కొత్త మంత్రులను నియమించబోతున్నారని టాక్. ఉగాది పూర్తైన తరువాత వీళ్లలో ఎవరెవరికి ఏ మంత్రిత్వశాఖ ఇవ్వబోతున్నారు అనేది ఫైనల్ చేయబోతోంది కాంగ్రెస్.

## ఏప్రిల్ మొదటి వారంలో భూ భారతి చట్టం కొత్త రూల్స్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 25


గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టంను అమల్లోకి తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది. దీంతో ఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకొచ్చే దిశగా రేవంత్ సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ధరణి స్థానంలో భూభారతి వెబ్ పోర్టల్‌ను అందుబాటు లోకి తీసుకురానున్నారు. అయితే, ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఈ పోర్టల్ ను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, భూ భారతి చట్టం రూల్స్, ఎల్ఆర్ఎస్, తదితర విషయాలపై రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మంత్రి పొంగులేటి మాట్లా డుతూ.. ఏప్రిల్ మొదటి వారంలో భూభారతి చట్టం రూల్స్ విడుదల చేస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో మార్కెట్ వ్యాల్యూను కూడా సవరించనున్నట్లు తెలిపారు. గతంలో తీసు కున్న సాదా బైనామా అప్లికే షన్లనే పరిష్కరిస్తామని, కొత్తగా సాదా బైనామాలు తీసుకోమని మంత్రి క్లారిటీ ఇచ్చారు. మరోవైపు ఎల్ఆర్ఎస్ కు సంబంధించి వేగం పుంజుకున్నదని, 25శాతం రాయితీ ఈ నెలాఖరుతో ముగుస్తుందని చెప్పారు. ఎల్ఆర్ఎస్ రాయితీకి సంబంధించిన గడువును మరింత పొడిగించే దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఎల్ఆర్ఎస్ పేమెంట్ అయ్యాక సింగల్



కేసు కూడా మిస్ కాదని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకర ణకు ధ్రువీకరణ పత్రం ఇస్తుందని చెప్పారు. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులపైన కూడా భూ భారతి చట్టం అమల్లోకి వచ్చాక నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి చెప్పారు. గ్రామ పాలన ఆఫీసర్ పాత వీఆర్వో, వీఆర్ఏలను తీసుకుంటామని, వారికి ఇంటర్ విద్యార్హతను నిర్ణయించనున్నట్లు తెలిపారు. ల ఇందుకోసం తెలుగులోనే ఎగ్జామ్ నిర్వహిస్తామని, పది వేల పోస్టుల్లో దాదాపు ఆరువేల మందికి పరీక్ష నిర్వహించే చాన్స్ ఉందని చెప్పారు.

## గజ్వేల్పై సీఎంకు కుట్రబంధం

### 26న మల్లన్న సాగర్పై అసెంబ్లీలో చర్చకు అనుమతి రద్దు చేసిన రూ. 182 కోట్ల నిధులు మంజూరు చేయాలి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు



సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ మార్చి 25

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్పై కుట్రబంధం ఎంచుకున్నారని, కేసీఆర్ మాత్రం పేగు బంధం పెంచుకున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన చేతకాక రేవంత్ రెడ్డి దుష్ట పాలన సాగిస్తున్నారని విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గం 2014 ముందు ఎలా ఉందో.. ఆ తర్వాత ఎలా ఉందో సీఎం తెలుసుకోవాలని సూచించారు. మొదటి నుంచి గజ్వేల్ నియోజకవర్గం అంటే రేవంత్ రెడ్డికి పడదని, తాము ఎన్నికలకు ముందు గజ్వేల్ అభివృద్ధికి రూ.182 కోట్ల నిధులను మంజూరు చేయగా వాటిని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రద్దు చేసిందని తెలిపారు. దేశ ప్రధానిని గజ్వేల్కు తీసుకొచ్చి దేశంలోనే గుర్తింపు తెచ్చిన ఘనత కేసీఆర్కు ఉందన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని గజ్వేల్ నుంచి ప్రారంభించి ఇంటింటికీ తాగునీరు ఇచ్చారన్నారు. సాగు, తాగునీటిలో గజ్వేల్ ప్రాంతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కోత పెట్టడంతో పంటలు ఎండిపోయాయని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో కోటి రూపాయలకు ఎకరం చొప్పున ఉంటే.. ఇప్పుడు జీరోకు వచ్చిందన్నారు.

26న మల్లన్న సాగర్పై చర్చకు అనుమతి

గజ్వేల్ పట్టణంలో మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలపై చర్చించేందుకు కట్మోషన్ అనుమతి తీసుకున్నామని హరీశ్ రావు అన్నారు. ఈ నెల 26న అసెంబ్లీలో నిర్వాసితుల సమస్యలపై చర్చిస్తానని, సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తానన్నారు. తాము రూ.1260 కోట్లు మల్లన్న సాగర్ నిర్వాసితులకు కేటాయించామని, 95శాతం పనులు పూర్తయినట్టు, ఇంకో ఐదు శాతం నిధులు కేటాయిస్తే సమస్య పరిష్కారం అవుతుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ దశగా స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ నియోజకవర్గం కావడం వల్ల రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీలు డాక్టర్ యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ ఉషన్, ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు తిప్పికొట్టిన ఫైర్ బ్రాండ్ సీతక్క!




హైదరాబాద్, మార్చి 25 (నివాస్ న్యూస్)

తెలంగాణ అసెంబ్లీలో మంత్రి శివంగి సీతక్క బీఆర్ఎస్‌కు ఘాటు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రచురిస్తున్న వార్తలు వాస్తవాలకు దూరంగా ఉంటాయని, ప్రతిరోజూ అబద్ధపు కథనాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. "బీఆర్ఎస్ పత్రికల్లో వక్రీకరణ తప్ప, వాస్తవాలు కనిపించవు. మేము అనని మాటలను కూడా తర్జన భర్జన చేసి ప్రచారం చేస్తున్నారు. అందుకే వాళ్ల పత్రికను చూడటం మానేసాం," అని ఆమె స్పష్టం చేశారు. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిందని తప్పుడు ప్రచారం చేయడాన్ని సీతక్క ఖండించారు. "క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే, బీఆర్ఎస్ ఆరోపణల్లో నిజం లేదని స్పష్టమవుతోంది," అంటూ బీఆర్ఎస్ నాయకురాలు సునీత లక్ష్మారెడ్డి చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. "ప్రజలకు మోసం చేయడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారింది. ప్రజల కళ్లను మబ్బుపరచడం కోసం అవాస్తవాలను రాస్తూనే ఉన్నారు. కానీ వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి" అని సీతక్క ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీలో సీతక్క మాటలు బీఆర్ఎస్ శ్రేణులను ఉ లిక్కిపడేలా చేశాయి. అసలు నిజాలను విపక్షం ఎలా వక్రీకరిస్తోందో ప్రజలు తెల్సుకోవాలని ఆమె సూచించారు.

## పాక్ ఆక్రమించుకున్న ప్రాంతం ఎప్పటికీ భారత్ లో అంతర్భాగమే

హైదరాబాద్ నివాస్ న్యూస్

మార్చ్ 25 హైదరాబాద్ పాకిస్తాన్ పై భారత్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. పాక్ ఆక్రమించుకున్న ప్రాంతం ఎప్పటికీ భారత్ లో అంతర్భాగమేనని చట్టవిరుద్ధంగా పాకిస్థాన్ ఆక్రమించిన కశ్మీర్ భూభాగాలను ఖాళీ చేయాల్సిందేనని తేల్చి చెప్పింది. శాంతి పరిరక్షణ సంస్కరణలపై ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా పాకిస్థాన్ ప్రతినిధి మాట్లాడుతూ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీంతో ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ పాకిస్థాన్ అనవసర అంశాలను లేవనెత్తుతోందని మండిపడ్డారు. కశ్మీర్ పై మరోసారి




అనవసర వ్యాఖ్యలు చేశారని అన్నారు. పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవని అన్నారు. ఇలాంటి ప్రయత్నాలతో సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరని చెప్పారు. కశ్మీర్ లోని కొంత ప్రాంతం ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే ఉందని దాన్ని పాకిస్థాన్ ఖాళీ చేయాల్సిందేనని అన్నారు. పాకిస్థాన్ కుతంత్రాలు చేయడం మానుకుంటే మంచిదని హితవు పలికారు.

# పాల్వంచ మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

27.03.2025 ప్రముఖ సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వారోత్సవాలలో భాగంగా మంగళవారం నాడు 25.03.2025 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం కొమరం భీమ్ నగర్ గ్రామంలో వలస గోత్తి కోయలకు చీరలు పంపిణీ కార్యక్రమం జరిపామని పాల్వంచ మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాసిం తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములకలపల్లి ఎస్సై రాజశేఖర్ విచ్చేశారు. ఆయన చేతుల మీదుగా 35 మందికి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎస్సై రాజశేఖర్ గారు మాట్లాడుతూ ఖాసిం పాల్వంచ నుంచి వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయం అన్నారు.భవిష్యత్తులో ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లాయర్ గోలి సందీప్ కూమార్, గద్దర్,భాషా,షేక్ మస్తాన్,గంగయ్య మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల కేంద్రంలో నిన్న జరిగినటువంటి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా కోటి కమిషనర్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమానికి బయలుదేరిన ఆశ కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉసగుల్పి ఇక్కడికి అరెస్టు చేయడమే కాకుండా శాంతియుతంగా సామరస్యంగా నిరసన తెలుపడానికి వచ్చినటువంటి ఆశ కార్యకర్తలను మహిళలని చూడకుండగా లాఠీచార్జి చేసి పోలీస్ స్టేషనుకు తరలించడం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటి యూనియన్ పిలుపుమేరకు మాగనూరు మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్ చౌరస్తాలో ఆశ వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు మాట్లాడుతూఅసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆషావర్కర్ల సమస్యలపై చర్చించి రాష్ట్రంలో ఎన్ హెచ్ ఎం స్కీమ్ నిర్వహణకు కావలసిన నిధుల కేటాయింపు జరిపి ఎన్నికలసందర్భంగా కాంగ్రెసు పార్టీ రేవంతరెడ్డి ఆషాలకు ఇచ్చిన హామీలుప్రకారం 18వేలు ఫిక్సుడు వేతనం ఇవ్వాలని,కమీషనర్ ఆఫీసు వద్ద ఆషాలు పోరాటాలు చేలుసిన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆషాలు సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం ఈరోజు కమీషనరు ఆఫీసుకు వస్తుంటే జిల్లాల నుండు కమీషనర్ ఆఫీసు వరకు ఎక్కడ వారిని అక్కడ అరష్టులు చేయడం రేవంత రెడ్డి అసమర్ధ పాలనకు సాక్ష్యం మీ తీరు మార్చు కోక పోతే గ్రామాలలో నివసించే ఈ ఆషాలే



పంచాయతి, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆషా రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యను పరష్కరించాలని కోరుతున్నాం.అరష్ట లతో ఆషాలు భయపడతారని ప్రభుత్వం భావిస్తే మరిన్ని పోరాటాలకు శిద్ధమవుతారు. ఆశ వర్కర్లకు మద్దతుగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు భరత్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నర్సింలు మాట్లాడుతూ ఈనెల 27 వరకు బడ్జెట్ సమావేశాలలోపు ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిచో వారు చేసిన కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమాలు పాల్గొంటామని చెప్పి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ మాగనూరు మండల ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శాంతమ్మ కార్యదర్శి సత్యమ్మ పారిజాత అనిత అనంతమ్మ కృష్ణ మండల నాయకురాలు అనురాధ పద్మ సుగుణ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఇస్నాపూర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## చీర,గాజులు, బొట్టు - మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక: కాట సుధా





**పటాన్ చెరు: మార్చ్ 25 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఇస్నాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాట సుధా మాట్లాడుతూ: మహిళల సాధికారితకు విద్య, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని, ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సంచారిణి అయిన సునీతా విలియమ్స్ ప్రపంచంలో మహిళల కీర్తిని చాటిన మహానుభావురాలని, తను అందించిన ప్రేరణతో మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి నడుం కట్టాలని అన్నారు. సంప్రదాయ పరంగా చీర, గాజులు, బొట్టు మహిళల గొప్పతనానికి ప్రతీకలని, ఇవి ఆత్మగౌరవాన్ని పెంచే అంశాలని వివరించారు.

# మక్తల్ లో 25 లక్షల సొంత నిధులతో స్మశాన వాటిక.

నివాస్. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశానుసారం మక్తల్ నివాసి అయిన డి డి ఎల్ ఫౌండేషన్ అధినేత ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు దాచే పల్లి శరత్ బాబు సొంత నిధులతో సుమారు 25 లక్షల రూపాయల తో స్మశాన వాటికలోని దహన సంస్కరాల వాటికకు కంపాండ్ ,స్నానపు గదులు,అస్తికలు భద్రపరుచుటకు లాకర్లు,కాటికాపరికి రూమ్ ల కొరకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన మాజీ ఉప సర్పంచ్ కట్ట సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమ సుందర్ ,పూజ శివరాజ్, కాంట్రాక్టర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు డి డి ఎల్ ఫౌండర్ దాచేపల్లి శరత్ బాబు గారు తన సొంత ఊరికి సుమారు 25 లక్షల రూపాయలతో స్మశాన వాటికలో మొదలు పెట్టిన పనులకుగాను గ్రామస్తులు



కృతజ్ఞతలు తెలిపారు

# అఘోరీతో బీటెక్ యువతి జంప్ మరో లేడీ అఘోరీగా మారబోతుందా?

**గుంటూరుజిల్లా నివాస్ న్యూస్ మార్చి 25 మార్చ్**

తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరీ గురించి తెలియని వారు ఉండరు. ఆ మధ్య ఆమె వరుసగా ఆలయాలకు వెళ్లి అక్కడ నానా హంగామా చేసింది. అయితే కొద్దిరోజులుగా ఆమె పెద్దగా కనిపించడం లేదు. అయితే తాజాగా గుంటూరు జిల్లా మంగళగిరిలో బిటెక్ చదువుతున్న విద్యార్థిని అఘోరీగా మారటానికి ఇంటిలో నుంచి వెళ్ళిపోవడం కలకలం రేపుతోంది. ప్రియదర్శిని కాలేజ్ లో బిటెక్ చదివిన విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం మంగళగిరికి వచ్చిన లేడీ అఘోరీతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత కొద్దీ రోజుల పాటు విద్యార్థిని ఇంట్లోనే అఘోరీ బస చేసింది. ఆ క్రమంలో అఘోరికీ, యువతికి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. రెండు రోజుల క్రితం మేజర్ అయిన యువతి తాను అఘోరీగా మారటానికి హైదరాబాద్ వెలుతున్నట్లు పోలీసులకు చెప్పి వెళ్ళింది. తాను మేజర్‌ను అని, అయితే తన తల్లిదండ్రులకు తాను అఘోరీగా మారటం ఇష్టం లేదని దీంతో ఇల్లు విడిచి వెళ్ళిపోతున్నట్లు చెప్పింది. తండ్రి కోటయ్య పోలీసులను ఆశ్రయించాడు. తన కూతురు కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే అంతకుముందే ఆ యువతి పోలీసులకు తాను వెళ్ళిపోతున్నట్లు చెప్పడంతో అదే విషయాన్ని పోలీసులు



తల్లిదండ్రులుకు చెప్పారు. దీంతో వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తమ కూతూరిని ఆఘోరి వశపరుచుకుందని ఆరోపించారు. అఘోరి చెర నుంచి తమ కూతురును విడిపించి తమకు అప్పగించాలని వేడుకుంటున్నారు.

# క్రీడా పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి ఎంపికలు

**మార్చి 26వ తేదీ నుండి క్రీడా పాఠశాల పైనల్ ఎంపికలు**

**బాలికలకు స్పోర్ట్స్ స్కూల్ కాచనపల్లిలో సెలక్షన్స్**

**బాలురకు స్పోర్ట్ స్కూల్ కిన్నెరసాని సెలక్షన్స్**

**డివిజనల్ స్థాయిలో హాజరు కాని విద్యార్థులు డైరక్ట్ గా కూడ పాల్గొనవచ్చు**

పాల్వంచ న్యూస్ భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐ ఏ ఏస్ మరియు డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ ఆదేశానుసారం జిల్లాలోని క్రీడా పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి ప్రవేశాల కొరకు ఐ టి డి ఏ భద్రాచలం పరిధిలోని ఫైనల్ ఎంపికలు 26.03.2025 నాడు బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసాని నందు జరుగుతాయని అదేవిధంగా 27.03.2025 నాడు బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లి నందు ఎంపికలు జరుగుతాయని ఐటిడిఏ భద్రాచలం క్రీడల అధికారి బొల్లి గోపాలరావు అన్నారు. ఈ ఫైనల్ ఎంపికలకు ఎంపిక కాబడిన విద్యార్థులు అందరు కూడా మరియు ఇంకా ఎవరైనా విద్యార్థులు ఉన్నట్లయితే వారు కూడా డైరెక్టుగా ఫైనల్ ఎంపికలలో పైన తెలుపబడిన బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసానిలో మరియు బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లి లో ఫైనల్ ఎంపికలలో పాల్గొనవచ్చుననీ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి మీ యొక్క విద్యార్థులను 26-03-2025 ఉదయం బాలురు కిన్నెరసాని యందు 8:30 గంటలకు రిపోర్టు చేయగలరు. మరియు బాలికలు కాచనపల్లి క్రీడాపాఠశాలలో రిపోర్ట్ చేయగలరు అని క్రీడల అధికారి బొల్లి గోపాలరావు తెలియజేశారు.ఎంపికల కొరకు విద్యార్థుల




వెంటతీసుకు రావలసినవి ధ్రువ పత్రాలు స్టడీ సర్టిఫికెట్,ఆధార్ కార్డు జిరాక్స్,పాస్ ఫొటోస్ 2, టీ షర్ట్ -షర్ట్, డివిజనల్ స్థాయిలో బాలురు 296 బాలికలు,269 మొత్తం 565 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరందరు 1:2 రేషియో ఫైనల్ ఎంపికలో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు లోడిగా రామారావు,కాచన పల్లి హెచ్ ఎం.కురుసం వెంకటేశ్వర్లు, క్రీడా పాఠశాల కాచనపల్లి ఎఎస్ ఓ వెంకటనారాయణ, పిడి బాలసుబ్రమణ్యం,వార్డెన్ భట్టు శంకర్ మరియు కోచెస్ తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును అడ్డుకుంటాం ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 25**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాదు ఫ్లయిట్ మోడ్ సీఎం అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించు కొచ్చింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా అని నిలదీశారు. ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలని అన్నారు.రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాన్సువాడలోని జామా మసీద్‌లో ఏర్పాటు చేసిన దావత్ ఏ - ఇఫ్తార్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , బాన్సువాడ వైస్ చైర్మన్ జుబైర్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ ముందుం టుందని తేల్చిచెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్సీ కవిత ఆందోళన




వ్యక్తం చేశారు. ల కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై సమీక్షించడం లేదని, జైనూర్ లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూ ముస్లింల ఇండ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదని విమర్శించారు.బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేద ని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికి మంచి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ పని చేశారు. ఆ సోయి ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి లేదు. ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫాను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టడం దారుణం. మైనార్టీల కోసం పెట్టిన బడ్జెట్ లో 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయ లేదు. ముస్లిం యువత, మహి ళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్ర మాలు తీసుకువచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదని ఆమె వ్యాఖ్యానించారు.

# పల్లె దవాఖానాలలో ఒపి పెషంట్ల సంఖ్యను పెంచేలా చెర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆదేశాలు

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ జిల్లా : కూకట్ పల్లి మండలంలోని హౌజింగ్ బోర్డు 4వ ఫేజ్ లో గల పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు వైద్య సేవలందించేందుకు మెడికల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఉండాలని, పల్లెదవఖానాలో వెంటనే మెడికల్ ఆఫీసర్లను నియమించాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ను కలెక్టరు ఆదేశించారు. పల్లె దవాఖానాను పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒపి పేషంట్ల సంఖ్యను పెంచేలా పల్లె దవాఖానా అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. పల్లె దవాఖానాలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పల్లె దవఖానాలలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రోజుకు ఎంత మంది రక్తపరీక్షలకు నమూనాలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. మందుల గదిని పరిశీలించి మందుల నమోదు రిజిష్టర్లను, పేషంట్లకు మందులు అందించిన రిజిష్టర్లను తనిఖీ చేసి గత నాలుగు నెలలుగా పేషంట్లకు మందులు ఇచ్చిన రికార్డుల నమోదు సరిగా లేదని



కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేసారు అనంతరం కలెక్టర్ కూకట్ పల్లి లోని బాలాజీ నగర్ బస్తీ దవాఖానా ను తనిఖీ చేసి, అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ఎంత మంది ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు అందించే సేవలను మెరుగు పరిచి మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారుఆసుపత్రిని తనిఖీ చేస్తూ ల్యాబ్ రిజిస్టర్లను,రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక విభాగానికి సంబంధించిన వ్యాధితో వచ్చే పేషెంట్లకు ఏవిధంగా ట్రీట్మెంట్ ఇస్తున్నారని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరీ, కూకట్ పల్లి తహాసీల్దారు స్వామి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనీస ధర కంటే తక్కువ తైబజార్ వేలం పాట

మళ్ళీ వేలం తేది ప్రకటించే యోచనలో మున్సిపాలిటీ కమిషనర్



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపల్ మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపాలిటీ 2025-26 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి తైబజార్ బహిరంగ వేలం పాట ను ఈ రోజు నిర్వహించగా ఇట్టి వేలం పాటలో మొత్తం ముగ్గురు పాటాదరులు పాల్గొనగా అత్యధికంగా శ్రీ ఎన్.కృష్ణారావు 28,90,000/- పాడినారు.మున్సిపాలిటీ నిర్ణయించిన కనీస ధర కంటే తక్కువ వచ్చినందున ఉన్నతాధికారులకు నివేదిక పంపి మరల వేలం పాటను నిర్వహిస్తామని వేలం తేది తెలియజేస్తామని కమిషనర్ తెలిపారు.

# చత్తీస్ ఘడ్ లో మరో భారీ ఎన్ కౌంటర్



చత్తిస్ గడ్ నివాస్ న్యూస్ మార్చి 25

వరస ఎన్ కౌంటర్లతో భారీగా కేడర్ ను కోల్పో తున్న మావోయిస్టులకు మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది,ఛత్తీస్ ఘడ్ లో మంగళ వారం మరో భారీ ఎన్ కౌంటర్ జరిగినట్టు తెలుస్తుంది,ఈ ఎన్ కౌంటర్ లో ఐదుగురు మావోయి స్టులు మరణించినట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని పోలీసులు తెలిపారు. భద్రతాదళాలు, మావోయి స్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇప్పటి వరకూ ఐదుగురు మావో యిస్టులు మరణించినట్లు అధికారికవర్గాలు వెల్లడిం చాయి. ఛత్తీస్ ఘడ్ ప్రాంతంలో గత కొంత కాలంగా మావోయి స్టుల కోసం కూంబింగ్ జరుగుతుంది. భద్రతా దళాలు అటవీ ప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చ ర్యలు చేపట్టాయి. అయితే ఎండా కాలం కావడంతో పాటు తాగునీరు దొరకక మావోయిస్టులు మైదాన ప్రాంతాలకు వస్తుండటంతో ఇరు వర్గాల మధ్య ఎదురు కాల్పులు జరుగుతున్నా యి. ఇటీవల కాలంలో మావోయి స్టులు దాదాపు ఎనభై మంది పైగానే మరణిం చారని పోలీసులు తెలిపారు. ఇంకా ఎదురు కాల్పులు కొనసాగుతున్నా యని తెలిసింది.

# నేలకొరిగిన భారీ వృక్షం

యారాడ గ్రామానికి రాకపోకలు అంతరాయం

కరెంటు స్తంభం పై వృక్షం పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పరిస్థితిని సమీక్షించిన జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్నా




గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 25

మహావిశాఖ నగరపాలక సంస్థ 63వ వార్డు జయేంద్ర కాలనీ గ్రామంలో ప్రధాన మార్గంలో గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న భారీ వృక్షం సోమవారం ఉదయం నేలకొరిగింది. వృక్షం పడిపోయే సమయంలో ఎవరూ లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పింది. కానీ ఎలక్ట్రికల్స్ ట్రాన్స్ఫార్మర్ కరెంట్ తీగలకి వృక్షం తగలడం వల్ల షార్ట్ సర్క్యూట్ అయ్యి ట్రాన్స్ఫార్మర్ ట్రిప్ అయింది. అదే మార్గాన యారాడ గ్రామానికి వెళ్లే ఆర్టీసీ బస్సులు వివిధ పనులు పై వెళ్లే వాహనదారులు లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదమే తప్పిందంటున్నారు స్థానికులు. కానీ బస్సులు వాహనదారులు వెళ్లేందుకు వీలు లేకుండా రోడ్డు మధ్యన వృక్షం పడిపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. వెంటనే స్థానిక కార్పొరేటర్ కి సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని హార్టికల్చర్ మరియు శానిటేషన్ సిబ్బంది విద్యుత్ అధికారులతో సమీక్షించి, హుటాహుటిన వృక్షాన్ని తొలగింపు పనులు అధికారుల సమన్వయంతో తొలగింపు ప్రక్రియ చేయించారు. యధావిధిగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా గంటల వ్యవధిలోనే పనులను పూర్తి చేసినందుకు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ వార్డ్ కార్పొరేటర్ గల్లా చిన్న సేవలకు స్థానిక ప్రజలు హర్షించారు.వృక్షాన్ని తొలగించిన వెంటనే విద్యుత్ పనులు వేగవంతం చేశారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్ ,స్థానిక ప్రజలు, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

# ఎస్ ఎల్ బి సి టన్నెల్లో మరో మృతదేహం వెలికితీత



నాగర్ కర్నూల్ నివాస్ న్యూస్ మార్చి 25

మహబూబ్‌నగర్ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిలో మరో మృతదేహాన్ని ఇవాళ వెలికితీశారు మృతుడిది ఉత్తర ప్రదేశ్ ఉన్నావ్ జిల్లాకు చెందిన మనోజ్ కుమార్‌గా గుర్తించారు ఇతను జేపీ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి వారి స్వగ్రామానికి తరలించనున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు మిగిలిన వారి ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు. లోకో ట్రాక్ సమీపంలో మృతదేహాన్ని గుర్తించా. లోకో ట్రైన్ శిథిలాల కింద డెడ్బాడీని గుర్తించిన రెస్క్యూ బృందాలు.. తవ్వకాలు చేపట్టాయి. ఘటన స్థలం నుంచి మృతదేహాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకి తీసుకువచ్చారు. శిథిలాలను గ్యాస్ కట్టర్‌తో తొలగిస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పైకప్పు కూలిపోయి నెల రోజులకు పైగా గడిచినా, ప్రమాదంలో మరణించిన ఎనిమిది మంది కార్మికులలో ఇద్దరిని వెలికితీశారు.ఇక ఆరుగురి మృతదేహాలను వెలికితీయడానికి సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఫిబ్రవరి 22న ఈ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. 8 మంది లోపల చిక్కుకుపోగా, ఇప్పటివరకు రెండు మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. కాగా, నిన్న(సోమవారం) అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, సహాయక చర్యల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ప్రభుత్వం సొరంగంలో సహాయక చర్యలు నిలిపివేస్తారన్న అందరి అంచనాలు తారుమారయ్యాయి. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించలేమని సహాయక బృందాలు చేతులెత్తేసిన నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయంతో మరికొన్ని రోజులపాటు ఆపరేషన్‌లో పాల్గొననున్నారు. 30 మీటర్ల వద్ద అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక సిబ్బంది ప్రాణాలకు సైతం ముప్పు వాటిల్లనుందని నిపుణులు హెచ్చరించారు. సొరంగం కుప్పకూలిన డీ-1, డీ-2 ప్రదేశాల్లో సహాయక సిబ్బంది సోమవారం 31వ రోజు సహాయక చర్యలు చేపట్టారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడి భాగాలను ప్లాస్మా కట్టర్‌తో కట్ చేసి బయటకి తెస్తున్నారు. మట్టి, రాళ్ల దిబ్బలు, బురద పూడిక, ఉబికి వస్తున్న నీటిని వాటర్ జెట్ల ద్వారా బయటికి పంపిస్తున్నారు. సంక్లిష్ట పరిస్థితుల్లో ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్ నుంచి ప్రమాదం జరిగిన 14 కిలోమీటరు వద్ద గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా మారింది. ఈ క్రమంలో విద్యుత్, వెంటిలేషన్ పనులను పునరుద్ధరిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్లు అత్యంత ప్రమాద జోన్‌గా అధికారులు గుర్తించారు. నేషనల్ జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎన్‌డీఆర్ఐ నిపుణుల నివేదిక ప్రకారం రెస్క్యూ ఆపరేషన్ కొనసా గించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఎక్స్‌ఫర్ట్ కమిటీని కూడా నియమించి వారి సూచనలు, సలహాల మేరకు పనులు కొనసాగించనున్నారు. కేరళ నుంచి వచ్చిన కాడవర్స్ డాగ్స్ గుర్తించిన డీ-1, డీ-2 ప్రదేశాల్లో చేపడుతున్న సహాయక చర్యలకు టీబీఎం భాగాలు అడుగడుగునా అడ్డు వస్తున్నాయి. అదేవిధంగా సొరంగం తవ్వకాలకు మినీ హిటాచీ, కన్వేయర్ బెల్టు, డీవాటరింగ్ పైపులు కూడా అడ్డు పడుతున్నాయి. సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, దక్షిణమధ్య రైల్వే, హైడ్రా, ర్యాట్ హోల్స్ మైనర్స్, ఆర్మీ బృందాలు నిర్విరామంగా శ్రమిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.

# రేషన్ కార్డుదారులు అలర్ట్ఈ పని చేయకుంటే ఏప్రిల్ నుంచి ఉచిత రేషన్ అందదు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 25

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనేక పథకాలకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా బిపిఎల్ కార్డు అవసరం. మీ ఈ-కెవైసి ఇప్పటికే పూర్తయి ఉంటే, ప్రభుత్వం మీకు ఈ పథకం ప్రయోజనాలను అందించడం సులభం అవుతుంది. ఈకేవైసి చేయకపోతే ప్రభుత్వం అందించే రేషన్ ఆగిపోవచ్చు.. రేషన్ కార్డ్ హోల్డర్లకు ఒక ముఖ్యమైన అలర్ట్. మీరు ఇప్పటివరకు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయకపోతే 7 రోజుల్లోపు దాన్ని పూర్తి చేయండి. లేకుంటే ఏప్రిల్ నుండి మీకు రేషన్ ప్రయోజనాలు లభించడం ఆగిపోతుంది. రేషన్ కార్డ్ హోల్డర్ నిర్దేశించిన తేదీలోపు కేవైసీ పూర్తి చేయకపోతే, అటువంటి సభ్యుల పేర్లు రేషన్ కార్డు నుండి తొలగించనున్నారు. ఆ సభ్యులకు ఆహార ధాన్యాల పంపిణీ లేకుండా పోతుంది. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులు పీకేసి వై చేయించుకోవడానికి వారి పీడీఎస్ దుకాణం లేదా డీలర్‌ను సంప్రదించవచ్చు. లబ్ధిదారుడు వేరే రాష్ట్రంలో నివసిస్తుంటే, ఆధార్ సీడింగ్ కోసం అతను తన సొంత రాష్ట్రానికి తిరిగి వెళ్లవలసిన అవసరం లేదు. లబ్ధిదారులు వారు ఉన్న చోట నుండి సమీపంలోని ప్రజా పంపిణీ వ్యవస్థ దుకాణానికి వెళ్లి ఈ- పి ఓ ఎస్ యంత్రం ద్వారా ఈ కేసీ వై ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం వల్ల అర్హత ఉన్నవారికి మాత్రమే ప్రయోజనం చేకూరుతుంది. నకిలీ రేషన్ కార్డు ఎవరి పేరు మీదైనా ఉంటే, దానిని తొలగించవచ్చు. పీకే వైసిప్రక్రియ కింద ప్రతి రేషన్ కార్డు సభ్యుడు తన పేరు, పుట్టిన తేదీ మొదలైన వాటిని తన ఆధార్ డేటాతో సరిపోల్చాలి. నకిలీ కార్డుల ఏరివేతలో భాగంగా దేశ వ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

# తప్పిన పెనుప్రమాదం

నివాస్ న్యూస్ ప్రతినిధి

బెజ్జంకి : కరీంనగర్ నుండి మండల కేంద్రం వైపు వెళ్తున్న హైర్ విత్ ఆర్టీసీ బస్సు పొలంలోకి దూసుకెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది.సోమవారం సుమారు 42 మంది ప్రయాణికులతో మండల కేంద్రానికి వెళ్తున్న హైర్ విత్ ఆర్టీసీ బస్సు మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ శివారులోని కల్వర్టు వద్ద రోడ్డు క్రిందకు దూసుకెళ్లింది. ఆకస్మత్తుగా చోటుచేసుకున్న సంఘటనలో ప్రయాణికులు సురక్షితంగా బయటపడి ఊపిరి పిల్చుకున్నారు.బస్సు స్టీరింగ్ నుండి ముందు చక్రాలకు అనుసంధానమైన బోల్ట్ ఊడిపోవడంతో ఆకస్మాత్తుగా పొలంలోకి దూసుకెళ్లిందని హైర్ విత్ ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు.కరీంనగర్ ఒకటవ ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ మాదురి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామని డిపో మేనేజర్ విజయ మాదురి తెలిపారు.

# ఉగాది తర్వాత తెలంగాణలో హైవోల్టేజ్ పాలిటిక్స్! ప్రధాన పార్టీల కొత్త ప్లాన్స్ ఇవేనా?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 25

విమర్శలు. ప్రతివిమర్శలు, కౌంటర్లు. ఎన్ కౌంటర్లతో ఇప్పటి వరకు సాగిన తెలంగాణ రాజకీయం ఇక కొత్త ట్రాక్ లోకి వెళ్లబోతోంది. తెలుగు వారి కొత్త ఏడాది ఉగాది ,తర్వాత అంతా అంతా ఫేస్ టూ ఫేస్.. నెక్ టూ నెక్ అనేలా హై వోల్టేజ్ పాలిటిక్స్ , సాగబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ప్రధాన పార్టీలు తమ కొత్త అస్త్రాలను సిద్ధం చేసుకుంటుంటే వాటిని ఎదుర్కొనేందుకు ప్రత్యర్థులు కౌంటర్ ప్లాన్ లు రెడీ చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ కు ఇచ్చిన ఏడాది గవుడు ముగిసిపోవడంతో ప్రతిపక్ష బీఆర్ఎస్ , బీజేపీలు అధికార పక్షంపై సై అంటే సై అనేలా రాజకీయం చేసేందుకు సై అంటున్నారు. మూడు ప్రధాన పార్టీల మధ్య పొలిటికల్ వార్ నేపథ్యంలో ఈసారి ఉగాది పొలిటికల్ పంచాంగంలో ఎలాంటి టర్న్ లు.. యూ టర్న్ లు మరెలాంటి ట్విస్ట్ లు ఉ ఒడబోతున్నాయనేది ఇంట్రెస్టింగ్ గా మారింది.

మంత్రి వర్గ విస్తరణతో ప్రజాక్షేత్రంలోకి

ప్రజాక్షేత్రంలో పార్టీ కార్యక్రమాలను స్పీడప్ చేసేందుకు అధికార కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తోంది. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న మంత్రి వర్గ విస్తరణను దాదాపుగా ఉ గాది నాటికి అటు ఇటుగా పూర్తి చేసి పార్టీ, ప్రభుత్వ పరంగా కొత్త జోష్ నింపేందుకు కసరత్తు చేస్తోంది. నామినేటెడ్ పదవులు, పీసీసీ కార్యవర్గ కూర్పు చేసి పార్టీ క్యాడర్ లో ఉ త్సాహం నింపాలని చూస్తోంది. రాష్ట్రానికి కొత్తగా వచ్చిన ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సైలెంట్ గా తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు. ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా స్టేట్ పాలిటిక్స్ ను రంజుగా మార్చేందుకు హస్తం పార్టీ అవసరమైన ప్లాన్లు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

కేసీఆర్ నయా స్కెచ్

బీఆర్ఎస్ సైతం ఉగాది అనంతరం సరికొత్త కార్యచరణతో ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. ఉగాది కంటే ముందే ఆ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కారు పార్టీ సిద్ధం అవుతున్నది. పార్టీ ఆవిర్భావదినోత్సవం వేదికగా పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ కేసీఆర్ కీలక దిశానిర్దేశం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ వైఫల్యాలు, నిర్ణయాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్నా అధినేత కేసీఆర్ (కె సి ఆర్)



ప్రజాక్షేత్రానికి దూరంగా ఉండటం గులాబీ పార్టీకి పెద్ద మైనస్ అనే టాక్ వినిపిస్తోంది. దీంతో పార్టీ ప్లీనరీ తర్వాత నయా స్కెచ్ తో కేసీఆర్ పార్టీని ముందుకు తీసుకుపోబోతున్నారనే చర్చ గులాబీ పార్టీలో వినిపిస్తోంది. అధికార కాంగ్రెస్ రౌండప్ చేసేలా కొత్త కార్యచరణను సిద్ధం చేసుకుని ఉగాది తర్వాత ఆచరణలో పెట్టి పెట్టేందుకు గట్టి ప్రయత్నాలు ఉండబోతున్నట్లు చర్చ జరుగుతోంది.

బీజేపీని ఊరిస్తున్న కొత్త బాస్ పోస్టు

తెలంగాణ బీజేపీలో రోజు రోజుకు కొత్త ఊపు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో తన కెపాసిటీని పెంచుకుంటూ వస్తున్న బీజేపీలో కొత్త బాస్ అంశం ఇప్పటికీ ఊరిస్తూనే ఉంది. రాష్ట్ర రథసారథిగా కొత్త వ్యక్తి నియామకం దాదాపు ఖరారైందని ఏ క్షణమైనా రాష్ట్ర అధ్యక్షుడి పేరును పార్టీ పెద్దలు అనౌన్స్ చేస్తారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ విజయాలతో జోరుమీదున్న కమలం పార్టీలో కొత్త అధ్యక్షుడు నియామకం ఆసక్తిని పెంచుతోంది. ఈ విషయంలో చాలా కాలంగా ఏకాభిప్రాయం కోసం ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ సుదీర్ఘ కసరత్తు, సంప్రదింపుల అనంతరం కొత్త అధ్యక్షుడి పేరును ఉగాది వరకు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర నేతలకు ఇప్పటికే అమిత్ షా టార్గెట్ విధించారు. ఇటీవల తనతో భేటీ అయిన రాష్ట్ర నేతలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం తద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కించుకోవడమే టార్గెట్ గా పెట్టుకోవాలని స్టేట్ లీడర్స్ కు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర బీజేపీకి కొత్త బాస్ నియామక ప్రక్రియ జరిగిపోతే ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ పై బీజేపీ సరికొత్త ఉత్సాహంతో రాజకీయం సాగించనుందనే చర్చ జరుగుతోంది.

# తెలంగాణ ఛీ.. ఛీ.. వీళ్లు మనుషులేనా..? భర్తలతో చేతులు కలిపిన భార్యలు కన్నతండ్రిని ఏం చేశారంటే

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 25

ప్రపంచంలో ఎక్కడైనా కూతుళ్లు అంటే.. తండ్రికి ఎనలేని మమకారం ఉంటుంది. కొడుకుల కంటే ఎక్కువగా ప్రేమ చూపి అక్కున చేర్చుకుంటారు. కొడుకులు వృద్ధాప్యంలో ముద్ద పెట్టకున్నా..

కూతుళ్లు ఉంటే వాళ్ళైన చూస్తారని నానుడి ఉంది. కూతుళ్ల.. తల్లి కంటే తండ్రినే ఎక్కువగా ప్రేమిస్తారు. కానీ ఈ కూతుళ్లు జన్మనిచ్చిన తండ్రినే కిరాతకంగా హతమార్చారు.. అసలేం జరిగిందో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన మెంచు చక్రయ్య గౌడ్ కు ఐదుగురు కూతుళ్లు. ఎంతో అల్లారు ముద్దుగా ఐదుగురిని సాకి మంచి చదవించి ఘనంగా పెళ్ళిళ్ళు సైతం చేసాడు. పెళ్ళి తరవాత కూతుళ్లను వదిలి ఉ ఒడలేమోనని నలుగురు కూతుళ్లను సొంత ఊళ్ళోనే సంబంధాలు చూసి వివాహం చేసాడు. స్వతహాగా నాయకత్వ లక్షణాలు ఉండటంతో గ్రామంలో పెద్దమనిషిగా చెలామణి అవుతూ గ్రామ సర్పంచ్ గా పని చేశాడు చక్రయ్య గౌడ్. మరో దఫా అవకాశం రావడంతో మూడో కూతురు సునీతను సర్పంచ్ గా ఆమె భర్త వెంకన్నను పీఏసీఎస్ చైర్మన్ గా చేసి తన ఆధిపత్యాన్ని చాటుకున్నాడు.

రాజకీయ ఆధిపత్యం కోసం

మామ ఆశయానికి అనుగుణంగానే మూడో అల్లుడు వెంకన్న సైతం రాజకీయంగా ఎదిగాడు. మండల నాయకుడిగా ఎదిగినా గ్రామానికి వచ్చే సరికి తన మామ చక్రయ్యకే ఎక్కువ ఫాలోయింగ్ ఉండటంతో వెంకన్న ఓర్చుకోలేక పోయాడు. మరోవైపు వెంకన్న భూ దందాలు, సెటిల్మెంట్లు చేయడం నచ్చని చక్రయ్య అల్లుడిని వారించాడు. మామకు వస్తున్న పేరు ప్రతిష్టలు.. అలాగే తన సెటిల్మెంట్లకు అడ్డు పడుతున్నాడన్న నెపంతో మామపై పగ పెంచుకున్నాడు వెంకన్న. మూడో అల్లుడు




వెంకన్నకు తోడుగా 1, 5 వ అల్లుళ్ళు వారి వ్యక్తిగత జీవితాల్లో ఉన్న మనస్పర్థలు.. వీటన్నింటిని కలిసి మామను హత్య చేయాలని నిర్ణయించారు.

అయితే.. ముగ్గురు అల్లుళ్ళ నిర్ణయాన్ని కూతుళ్లు వ్యతిరేకించాల్సింది పోయి.. పేగు బంధాన్ని మరచి భర్తల పగలో చేతులు కలిపారు. మమకారాన్ని వదిలేసి జన్మనిచ్చిన బంధాన్ని మరచి స్కెచ్ వేసి కర్కశంగా హత్య చేశారు. కడుపున పుట్టిన కూతుళ్లపై ప్రేమ పెంచుకున్నందుకు.. అల్లుళ్ళు చేసే తప్పులను ప్రశ్నించి న్యాయం వైపు నిలబడ్డ పాపానికి పరిహారంగా ప్రాణాలు వదిలాడు..

కూతుళ్లు, అల్లుళ్ళు కలిసి చక్రయ్యను దారుణంగా హత మార్చడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అందరికి తలలో నాలుకగా ఉండి, సమస్యల పరిష్కారానికి అండగా నిలబడే చక్రయ్య హత్య గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మంచి మనిషిని పొట్టన పెట్టుకున్నారని కూతుళ్లకు శాపనార్థాలు పెట్టారు గ్రామస్థులు. మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాట రచయిత మాటలకు నిదర్శనంగా గ్రామ పెద్ద చక్రయ్య హత్య ఉదంతం నిలిచింది.. కూతుళ్లు, అల్లుళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# నివారణే వ్యాధికి పరిష్కారం..

అశ్వారావుపేట : వ్యాధి ఏదైనా నిర్మూలన కంటే నివారణే పరిష్కారం అని వినాయక పురం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ రాందాస్ అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం లో భాగంగా సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని మండలంలోని వినాయక పురం,గుమ్మడవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్షయ వ్యాధి వ్యాప్తి,నివారణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు వస్తుంటే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో తెమడ,రక్త పరీక్షలు చేయించుకోవాలి అని,అది క్షయ అని నిర్ధారణ అయితే ఇది వ్యాధి బాధితుల తుంపర్లు గాలి ద్వారా మరొకరికి వ్యాప్తి చెందకుండా నోటికి దస్తీ లేక మాస్క్ వినియోగించాలని,పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గుమ్మడి వల్లి పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ మధులిక మాట్లాడుతు క్షయ వ్యాధి నివారణలో తెలంగాణ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండో స్థానం లో ఉందని తెలిపారు.వైద్యులు ఆదేశానుసారం క్రమం తప్పక మందులు వాడితే తిరిగి వచ్చే అవకాశం లేని జబ్బు క్షయ మాత్రమేనని అన్నారు. క్షయ నివారణ కార్యక్రమాన్ని దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో పర్యవేక్షిస్తున్న ఎస్టీ ఎస్(సీనియర్ ట్రీట్ మెంట్ సూపర్ వైజర్) ఏ.వెంకట్ మాట్లాడుతూ ఈ రెండు మండలాల్లోని నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రస్తుతం 100 మంది క్షయ వ్యాధికి చికిత్స పొందుతున్నారని,గతంలో కంటే వ్యాధి తీవ్రత







తగ్గడంతో పాటు వ్యాధిగ్రస్థులు తగ్గారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో మోహన్ ఏఎన్ఎం,ఎంఎల్ హెచ్ పీ లు పాల్గొన్నారు.

# ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా
## కోకో రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యం




ఏలూరుజిల్లా మార్చి 25 **నివాస్ న్యూస్ ప్రతినిధి** కోకో గింజల కొనుగోళ్ళను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కోకో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని చెప్పారు.ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఆన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వడం లేదన్నారు. వివరంగా నష్టపోయి అప్పులు పాలు అవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయని చెప్పారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ. 500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే రంగంలోకి దిగి కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలని కోరారు. కోకో గింజలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు.ఉద్యాన శాఖ నుండి రావాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కొబ్బరి రైతు సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి, పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం పరిధి ఆయిల్ పామ్ రైతు సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోనేరు సతీష్ బాబు వివిధ మండలాల నుండి వచ్చిన కోకో రైతులు పాల్గొన్నారు.

# విప్లవం కన్న ఎర్ర సూర్యుడు భగత్ సింగ్- బంజారా భజరంగీ భేరి



ఏలూరు జిల్లా మార్చి 25 **నివాస్ న్యూస్ ప్రతినిధి** బంజారా భజరంగీ భేరి ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గం లోని కృష్ణాపురం గ్రామంలో విప్లవవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ విప్లవం మానవ జాతికి శాశ్వత హక్కు అనీ, స్వాతంత్ర్యం ప్రతి ఒక్కరీ జన్మహక్కు అనీ నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి న విప్లవ వీరుడు భగత్ సింగ్ అని బంజారా బజరంగీ భేరి నాయకులు అన్నారు.భరత మాత దాస్య విముక్తికై విప్లవ మార్గంలో పోరాడిన ఎర్ర సూర్యుడు భగత్ సింగ్ అని అన్నారు. ఉరితాడును ముద్దాడి వరమాలగా మెడలో వేసుకుని ఉరి కంభంపై నిదురించిన విప్లవం కన్న ముద్దు బిడ్డ భగత్ సింగ్ అని అన్నారు. ప్రేమకు చిహ్నంగా తాజ్ మహల్ ను గుర్తించి నట్లే, సెట్లేజ్ నది ఒడ్డున ఉన్న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల సమాధి అయిన తేజ్ మహల్ ను దేశభక్తి చిహ్నంగా భారత ప్రభుత్వం గుర్తింపును కలిపించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జరభల రమేష్, భూక్యా రాములు, భూక్యా కృష్ణ, భూక్యా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి టీ నర్సాపురంమండల అధ్యక్షులుగా దామిశెట్టి




ఏలూరు జిల్లా మార్చి 25 **నివాస్ న్యూస్ ప్రతినిధి** టీ.నరసాపురం మండలం బీజేపీ ఎన్నికల సమావేశంఈరోజుమక్కినవారి గూడెం లో జరిగింది. ఈ కార్యక్రమం మాజీ అధ్యక్షులు మలేంపాటి హరిబాబు అధ్యక్షతన మండలం ఇంచార్జ్ రాష్ట్ర బీసీ నాయకుడు మోడేపల్లి నాగు మండలం రిటర్నింగ్ అధికారి కొండేపాటి రామకృష్ణ జిల్లా కార్యదర్శి జట్లా రాంబాబు జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు కాంచన మాల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు గా దామిశెట్టి సాయి విశ్వనాథ్ గారిని ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. మొదటిగా నలుగురు వీరంకి అయ్యప్ప రాయల మల్లేష్ పాపోలు పూర్ణ శేఖర్ సాయి విశ్వనాథ్ పోటీపడగాఏకపక్షం గా విజయం సాయి విశ్వనాథ్ కి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రామలింగేశ్వరరావు సత్యన్నారాయణ శ్యాం సుందర్ వినయ్ ప్రసాద్ వెంకట్రావు దుర్గాప్రసాద్ నాగార్జున దినేష్ వెంకటేశ్వరరావు సాదు ప్రసాద్ వాసు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సిగ్నల్స్ లేనిఏజెన్సీగ్రామాలలో ఆన్ లైన్ కు బదులు ఆఫ్ లైన్ సదుపాయంకల్పించాలని డిమాండ్ చేస్తున్న వంశి కుంజం






అల్లూరి సీతారామరాజు జిల్లా: మార్చి 25 **నివాస్ న్యూస్ ప్రతినిధి** మార్చి 24,రంపచోడవరం మండలం తామరపల్లి సచివాలయంలో సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి గారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ముందుగా సచివాలయం సిబ్బంది వివిధ రకాల సర్వేలు వివరించారు అనంతరం ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం మాట్లాడుతూ మీరు చేసే వివిధ రకాల సర్వేలు పూర్తిగా ఆన్ లైన్ లో ఉన్నాయి మన పంచాయతీ గ్రామలో కొన్ని గ్రామాలకు సిగ్నల్స్ లేని గ్రామాలు ఉన్నాయిని వాటి కోసం గ్రామాల్లోని ప్రజలను ఈ సర్వ్ ల పరంగా ఎండలకి తీవ్రతకు గురికాకుండా సిగ్నల్ పడే చోటకు తీసుకొని రావొద్దని కావాలిస్తే మీరు ఉన్నత అధికారులతో మాట్లాడి ఏజెన్సీ గ్రామాలలో ఆన్ లైన్ కి బదులు ఆఫ్ లైన్ సదుపాయం కల్పించాలని సదరు అధికారుకాలకు తెలియపరచండిని, ప్రతి ఇంటిలో కనీస వసతులు ఉన్నాయిని,ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తిఅయిన ఇంకా ఆన్ లైన్ లో వ్యవస్థ ఏదయినా దరఖాస్తు పెట్టాలన్న ఓపెన్ కావడం లేదని తెలియపరుస్తున్నారుని అలాగే మరుగుదొడ్లు లేక చాలా మంది గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని దానిని కూడా మినిట్స్ బుక్ లో రాసి ఉన్నత అధికారులు దృష్టిలో పెట్టండిని తెలిపాను ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సోదే చిట్టి దొర, పంచాయతీ కార్యదర్శి భారతి,పిసా ఉపాధ్యక్షులు వేమన్న, కార్యదర్శి కొండయ్య తదితరులు పాల్గొన్నారు

# ఐఎన్టియుసి జిల్లా నూతన అధ్యక్షుడిగా వాసంశెట్టి గంగాధర్ నియామకం




రాజమహేంద్రవరం: మార్చి 25 **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టియుసి) జిల్లా నూతన అధ్యక్షుడిగా ప్రముఖ కార్మిక నాయకుడు, రాజమండ్రి ఆటోవర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి ద్వారా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. సోమవారం స్థానిక కంబాలచెరువు వద్దనున్న ఆయన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వాసంశెట్టి గంగాధర్ మాట్లాడుతూ, ఐఎన్టియుసితోనే తన ప్రస్థానం ప్రారంభమైందని, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు సారథ్యంలో, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్కుమార్ సలహాల మేరకు కార్మికులకు అండగా నిలబడి వారి హక్కుల పరిరక్షణకు ఉద్యమాలు చేశానని తెలిపారు. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ, సంజీవరెడ్డి స్వయంగా తనను హైదరాబాద్కు పిలిపించుకుని తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడిగా పనిచేయాలని సూచిస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. ఐఎన్టియుసి స్వతంత్ర సంస్థ అని, 95 సంవత్సరాల వయసులో కూడా సంజీవరెడ్డి కార్మికుల పక్షాన ఐఎన్టియుసి ద్వారా పోరాటాలు చేస్తున్నారని గంగాధర్ పేర్కొన్నారు. గతంలో తాను ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సంస్థకు ఏ పార్టీతోనూ సంబంధం లేదని, కేవలం కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేస్తూ వారికి అండగా నిలబడటమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఐఎన్టియుసికి, కాంగ్రెస్ పార్టీకి మధ్య చాలా అంతరం ఉందని, దీనిపైనే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కమిటీ వేసి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. కార్మిక సంఘాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో, లారీ, మోటారు వర్కర్లకు అండగా నిలబడి ఐఎన్టియుసికి పూర్వవైభవం తెస్తామని గంగాధర్ ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ ఎంపీ మార్గాని భరత్రామ్ నాయకత్వంలోనే తాను పనిచేస్తానని వైఎస్సార్టీయూసీ రాష్ట్ర నాయకత్వానికి తెలియజేశానని ఆయన వివరించారు. ప్రస్తుతం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఫిట్నెస్ పరీక్షకు ఎదురవుతున్న ఆటంకాలను తొలగించడానికి త్వరలోనే అధికారులను కలిసి విన్నవిస్తామని పేర్కొన్నారు. ఫిట్నెస్ పరీక్షను ప్రైవేటు సంస్థకు అప్పగించడం వల్ల ఆటో, లారీ, ఇతర వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వాహన మిత్ర పథకాన్ని అమలు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు. అసంఘటిత కార్మికులు, సంఘటిత కార్మిక రంగాన్ని ప్రత్యేకించి వస్త్ర కార్మికులు, హెూటల్ కార్మికుల సంక్షేమానికి పని చేస్తానని గంగాధర్ తెలిపారు. ఐఎన్టియుసి సీనియర్ నాయకులను కలుపుకుని వెళ్తానని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను కలిసి కార్మికుల పక్షాన వారి సమస్యలను వివరించి పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానని చెప్పారు. ఐఎన్టియుసి ఉభయ రాష్ట్రాల సంయుక్త కార్యదర్శి నారాయణ రావు మాట్లాడుతూ, 1995లో ఐఎన్టియుసిలో చేరిన తాను జక్కంపూడి రామ్మోహనరావు, ఉండవల్లి అరుణ్కుమార్, వాసంశెట్టి గంగాధర్రావు వద్దనే ఓనమాలు నేర్చుకున్నానని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా గెయిల్, ఓఎన్జిసి, వేదాంత, కెయిన్ ఎనర్జి వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, ఇతర రాయితీలు ఇప్పించేందుకు యూనియన్ ద్వారా కృషి చేశానని చెప్పారు. వాసంశెట్టి గంగాధర్ ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడిగా నియమితులవ్వడం శుభ పరిణామమని ఆయన అభివర్ణించారు.

మరో కార్మిక నాయకుడు లోడ అప్పారావు మాట్లాడుతూ, ఐఎన్టియుసి ద్వారా ఐదు అగ్రిమెంట్లు చేశానని, కార్మికులకు మెరుగైన వేతనాలు ఇప్పించేందుకు పనిచేశానని వివరించారు. వాసంశెట్టి గంగాధర్కు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం రావడం సంతోషకరమని అన్నారు. ఈ సమావేశంలో కోస్టల్ పేపర్స్, ఓఎన్జిసి పెట్రోలియం ఎంప్లాయీస్ యూనియన్, క్వారీ లారీ యూనియన్, రాజమండ్రి ఆటోవర్కర్స్, గోదావరి ట్రాన్స్పోర్ట్, నేషనల్ మోటార్ వర్కర్స్ యూనియన్, యూనో సాల్ట్ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఐఎన్టియుసి నూతన అధ్యక్షుడిగా నియమితులైన గంగాధర్కు వారు అభినందనలు తెలిపారు.

# శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో "జీల్" ప్రాంగణ ఎంపిక నిర్వహణ





భీమవరం:మార్చి 25 **నివాస్ న్యూస్ ప్రతినిధి** జువ్వలపాలెం రోడ్, భీమవరం శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో "జీల్" కంపెనీ వారు ప్రాంగణ ఎంపిక నిర్వహించారు అని కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ.అనురాధ మాట్లాడుతూ, జీనత్ ఇంగ్లీష్ అకాడమీ ఆఫ్ లాంగ్వేజ్ (జీల్) కంపెనీ వారు తమ కళాశాలకు వచ్చి ప్రాంగణ ఎంపిక నిర్వహించారని, ఈ ప్రాంగణ ఎంపికలకు వెస్ట్ గోదావరి మరియు కృష్ణా జిల్లాల నుంచి ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు ప్రాంగణ ఎపికలకు 177 మంది ఆదిత్య విద్యార్థులకు ప్రాంగణ ఎంపిక నిర్వహించగా అందులో 102 మంది ఆదిత్య విద్యార్థులు ఎంపికయ్యారని, ఎంపికైన విద్యార్థులకి వార్షిక ఆదాయం రూ.2,40,000/- అని తెలియజేశారు, అనంతరం ప్రాంగణ ఎంపిక నిర్వహించిన జిల్ కంపెనీ %ఎ=% టీం కి కృత్ఞతలు తెలియజేసారు.ప్రాంగణ ఎంపిక నిర్వహించడానికి సహకరించిన ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డా. నల్లమిల్లి సుగుణరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డా. బి ఈ వి ఎల్ నాయుడు, ప్లేసెమెంట్ కో ఆర్డినేటర్స్ కి మరియు ప్లేసెమెంట్ ఆఫీసర్స్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు,ప్లేసెమెంట్ ఆఫీసర్ బ్రహ్మం, కళాశాల ఏ.ఓ.జయ కుమార్ మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఆంధ్ర నాట్యోత్సవం
## ఘనంగా నటరాజ రామకృష్ణ102 వ జయంతి వేడుకలు



రాజమహేంద్రవరం జిల్లా: మార్చి 25 **నివాస్ న్యూస్ ప్రతినిధి** నాట్యకళా పితామహుడు, పద్మశ్రీ నటరాజ రామకృష్ణ102 వ జయంతి నాట్యోత్సవంలో భాగంగా ప్రకాశ్ నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సప్పాయశోదా కృష్ణ శిష్య బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శన అలరించింది.20 మంది నర్తించారు.సప్పా వంశంలో నాలుగో తరం కళాకారిణులు చిరంజీవి సప్పా జయశివ దుర్గా జాహ్నవి,షణ్ముఖి వరప్రసాదిని బృందం నర్తించిన అంశాలు ఆకట్టుకున్నాయి.అనంతరం డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ నవ్యశ్రీ, దివ్యశ్రీ, శ్రీమతి లక్ష్మి సుందరి,గౌరీప్రియ, భాను దుర్గ,నయనిక,చంద్రకళ తదితర 25 మంది ఆలయ నృత్యంలోని పుష్పాంజలి, వినాయక స్త్రోత్రం, పంచముఖ లింగ,పంచభూత నర్తనాలు,శ్రీశైలశబ్దం,హాలాహలధారి వంటి పలు ప్రాచీన ఆలయ నృత్యాలు రసరమ్యంగా ప్రదర్శించారు.వారు నర్తించిన అంశాలు నాట్య పండితులు సప్పా దుర్గాప్రసాద్ పాండిత్యాన్ని ప్రస్ఫుటం చేశాయి.ఉదయంనుచి రాత్రివరకు సుమారు 100 మంది నృత్యాంజలిగా ఈ నృత్యంలో పాల్గొన్నారు.అతిథుల చేతుల మీదుగా అందరికీ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి సత్కరించారు.ముగింపు సభలో జక్కంపూడి విజయలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,సి.సి.సి.చానెల్ ఎం.డి.పంతం కొండలరావు,తుమ్మిడి రామ్ కుమార్,దాట్లవెంకటపతిరాజు, ,భాస్కరరామ్,పవనగిరి స్వామి,మంతెన కేశవరాజు,పి.వి.ఎస్.కృష్ణా రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు,చావలి రాజేశ్వరరావు, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు వి.వి.ఎస్. కృష్ణకుమార్, పి.బి.వి. సంజీవరావు,మల్లెమొగ్గల గోపాలరావు,డి.శ్రీనివాస్,భాస్కరమూర్తి,సప్పా దేవి తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం



బాపట్ల మార్చి 25 **నివాస్ న్యూస్ ప్రతినిధి** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం స్థానిక పంచాయతీ ఆఫీస్ నందు జరిగిన గ్రామసభలో స్థానిక బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా (పీఎం అజయ్,) ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం తాలూకు 5 లక్షల రూపాయల జీవనోపాది సబ్సిడీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ ఏపీ షెడ్యూల్ కాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ,ఎస్, సీ, సీ, ఎఫ్సి )ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన ( పీఎం, ఏ,జె,ఏ,వై ) పథకం ప్రభుత్వ అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన మహిళా సంఘాల్లోని ఎస్సీ కుటుంబాలకు జీవనోపాధిని మెరుగుపరిచి కుటుంబఆదాయం నెలకు 10,000 మించే విధంగా ప్రోత్స హించి ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ధ్యేయమని ఈ పథకం 50% సబ్సిడీ ద్వారా చిల్లర కొట్టు నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇందులో 50000 ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ 40,000 రాష్ట్రీయ పేదరిక నిర్మూలన సంస్థ నుండి ఉన్నతి నుండి రుణం గాను 10000 లబ్దిదారిని మార్జిన్ మనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందనీ వివరించారు. వీరిని రుణంతో సరిపెట్టుకోకుండా వీరు తయారు చేసిన వస్తువులను ఓఎన్డిసి యాప్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం మల్టీ మిలియన్ కంపెనీలతో మహిళా దినోత్సవం రోజు అగ్రిమెంట్ చేసుకుందని ప్రతి మహిళను పారిశ్రామికముగా వ్యాపార రంగాల్లో ముందుండే విధంగా చూడటమే లక్ష్యంగా అనేక శిక్షణలు రుణ వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల నుండి పుచ్చుకొని లక్షాధికారి కావాలనే ప్రభుత్వకల నిజం చేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,ఏపూరి భూపతిరావు, పార్లమెంటు బూత్ నెంబర్ నక్కల వెంకటస్వామి రామరాజు, చిలక సురేంద్ర గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ, ఏ .పి.ఎం శ్రీనివాసరెడ్డి సీసీలు శివ కోటేశ్వరావు, రాఘవ, వివో ఎల్ శాలిని, శ్రీలక్ష్మి, మేరి కమల, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకుల అందజేత



చల్లపల్లి (కృష్ణా) : మార్చి 25 **నివాస్ న్యూస్ ప్రతినిధి** నిరాదరణకు గురై వఅద్ధాశ్రమంలో ఆదరణ పొందుతున్న వఅద్ధులకు తమవంతు సహాయ సహకారాలు అందించేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని చల్లపల్లి జడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి కోరారు. రాజులపాటి నాంచారయ్య (ప్రథమ వర్ధంతి), నాంచారమ్మ దంపతుల జ్ఞాపకార్థం స్థానిక పార్వతమ్మ తోటలోని ఆదరణ వఅద్ధాశ్రమంలో ఆదరణ వఅద్ధాశ్రమంలో సోమవారం రాజులపాటి కళ్యాణి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎపి ప్రెసిడెంట్ రాజులపాటి శివ, వారి తనయులు పండు, మణిలత కలిసి 15 రకాల వంటకాలతో వఅద్ధులకు విందు భోజనం పెట్టారు. ఎవరెవరికి ఏమేమి కావాలో ముందుగానే వివరాలు సేకరించి స్వయంగా తయారుచేసి అందరికీ ఆప్యాయంగా వడ్డించారు. అంతేకాకుండా ఒక నెలకు సరిపడా రూ.10వేలు విలువ చేసే నిత్యవసర సరుకులను అందజేశారు.కార్యక్రమంలో రాజులపాటి బద్రి తదితరులు ఉన్నారు.

# ఫోక్సో యాక్ట్ కేసులో నలుగురు ముద్దాయి లకు జీవితకాల శిక్ష విధించిన కేసులో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు అందించిన - జిల్లా ఎస్పీ

ఏలూరు, మార్చి 25 నివాస్ న్యూస్ ప్రతినిధి ఏలూరు జిల్లా,తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మైనర్ బాలిక పై అత్యాచారం, హత్య కేసులో ఏలూరు పోక్సో యాక్ట్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి నలుగురు ముద్దాయిలకు జీవితకాల శిక్ష విధించిన కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు ప్రతిభా పురస్కారాలను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అందజేశారు. గుంటుపల్లి గుహలు, జీలకర్రగూడెం గ్రామం, తడికలపూడి మండలం 2019 ఫిబ్రవరి 24వ తేదీ ఉదయం 11 గంటలకు మృతురాలు, ఆమె ప్రియుడు ఖాళీసమయాన్ని గడపడానికి గుంటుపల్లి గుహల గుట్టల వెనుకకు వెళ్ళగా, వారు దారి తప్పినట్లు మృతురాలు, ఆమె బాయ్ ఫ్రెండ్ ఏకాంత ప్రదేశంలో ఖాళీ సమయాన్ని గడుపుతుండగా నిందుతుడు డబ్బు ఇవ్వాలని ఇద్దరిని డిమాండ్ చేశాడు. లేకపోతే చంపేస్తానని బెదిరించాడు. కానీ, మృతుడి ప్రియుడు ప్రతిఘటించి జుట్టుపట్టుకుని ఎదిరించాడు. దీనిపై కోపోద్రిక్తుడై నిందుతుడు మృతుడి ప్రియుడిని దుంగ (కర్ర) తో కొట్టాడు. అది గమనించిన ఇతర ముద్దాయిలు సహకరించినట్లు దానిపై తడికలపూడి పోలీసు స్టేషన్లో కేసు నమోధుచేసినట్లు అప్పటి చింతలపూడి ఇన్స్పెక్టర్ యు.జె విల్సన్, పి.రాజేష్ ఇన్స్పెక్టర్ ధర్యాప్తును పూర్తి చేసి చార్జ్ షీట్ ను కోర్టులో ఫైల్ చేశారు. జంగారెడ్డిగూడెం డిఎస్పి యు. రవిచంద్ర, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, భీమడోలు ఇన్స్పెక్టర్ యు.జె విల్సన్, జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ బి.కృష్ణ బాబు, తడికలపూడి ఎస్సై బి చెన్నారావు, టి. నర్సాపురం ఎస్సై ఎం. జయబాబు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏలూరు,ఇంచార్జ్ కోర్టు మోనిటరింగ్ సెల్ ఎం.సుబ్బారావు, తడికలపూడి కోర్టు కానిస్టేబుల్ కెపివి డిఎన్ కొండల్ రావు, కోర్ట్ మోనిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ ఎం శ్రీనివాస్ 1838, మహిళా హెడ్ కానిస్టేబుల్ 367 ఎం వెంకట రమణ ,ఈ




కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.సూర్యచంద్రరావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్.ఎస్. ఎస్.శేఖర్, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్, పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు. రవిచంద్ర, డిటిసి డీఎస్పీ ప్రసాదరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హాబీబ్ భాషా, ఎస్ఐ రాజా రెడ్డి, ఐటీ కోర్ ఇన్చార్జి నరేంద్ర, అన్ని పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి

## పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 18 అర్జీల స్వీకరణ.





పశ్చిమగోదావరి జిల్లా :మార్చి 25 నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటిపూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణచర్యలుచేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమములో జిల్లా ఎస్పీ మొత్తం 18 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీమతి అహ్మదున్నీషా మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ బస్సులను ఆర్టీసీకే ఇవ్వాలి

గుంటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యుత్ బస్సులు ఆర్టీసీకే ఇవ్వాలని, మోటారు రవాణా చట్టంలో మార్పులను నిలిపివేయాలని, మోటారు రవాణా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని, కార్మిక చట్టాల్లో చేస్తున్న మార్పులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీలో నిర్వహించిన ప్రదర్శనకు మద్దతుగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ బస్‌స్టేషన్‌లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ఆర్టీసీలకు నేరుగా ఇవ్వకుండా ప్రైవేటు సంస్థల ద్వారా ఇవ్వడం అంటే ఆర్టీసీని దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేయడమేనన్నారు. ఆర్టీసీలో నైపుణ్యం కలిగిన సిబ్బంది యాజమాన్యం ఉన్నారని, విద్యుత్ బస్సులను ఆర్టీసీలకు నేరుగా ఇస్తే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. మోటారు రవాణా చట్టంలో చేస్తున్న మార్పుల కారణంగా ప్రైవేటు రవాణా పెద్ద ఎత్తున పెరిగి ఆర్టీసీలు నష్టపోయే పరిస్థితి వస్తుందని, కావున ఆర్టీసీలను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసే విధంగా రవాణా చట్టాల్ని మార్పు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ల పేరుతో కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సమూలంగా మార్చి వేస్తున్నారని భవిష్యత్తులో కార్మికులు తమకోసం యూనియన్ పెట్టుకోవడం కూడా సాధ్యం కాదని తెలిపారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి



టీవీజీ రవిశంకర్ మాట్లాడుతూ గుంటూరు 2 డిపోకు 100 విద్యుత్ బస్సులు కేటాయించినట్టుగా ప్రకటనలు వస్తున్నాయని, దీనివలన గుంటూరు 2 డిపో ఉద్యోగులు ఇతర డిపోలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని, కనుక ఈ విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసీ ఉద్యోగులనే చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో నియామకాలు చేపట్టాలని కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, 2023 పి ఆర్‌సిని ఇవ్వాలని, బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఆర్.శ్రీనివాసరావు, జి.నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు






రేపల్లె మార్చి 25నివాస్ న్యూస్ ప్రతినిధి రేపల్లె రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ జన్మదిన సందర్భంగా ఆముదాలపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు రేపల్లె పట్టణమున మంత్రి అనగాని స్వగృహం నందు గజమాలతో సత్కరించి శివ ప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మరకా ముసలయ్య, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ, నాయుడు నరసింహామూర్తి, కార్యకర్తలు తదితరులు

# అన్నం కూడా తినలేకపోతున్నాం..!

తాడేపల్లి,నివాస్ న్యూస్ ప్రతినిధి తాడేపల్లి రూరల్ : రూ.కోటితో సొంత ఇంటి కల నెరవేర్చుకున్నామన్న ఆనందం క్షణాల్లో ఆవిరైపోయిందని తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బైపాస్ రోడ్‌లోని విఆర్ అపార్ట్మెంట్స్, మణిపాల్ ఆసుపత్రి, సుందరయ్య నగర్ కట్ట ప్రాంతాల్లో రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ముఖ్యంగా సుందరయ్య నగర్ ప్రాంతంలో ఇళ్లల్లోనే సెప్టిక్ ట్యాంక్ మాదిరి మురుగునీటి కోసం ప్రత్యేకంగా గుంతలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోయారు. అద్దెల ద్వారా వచ్చిన ఆదాయం మురుగునీరు ఎత్తిపోసుకోవటానికి సరిపోతోందన్నారు. మురుగు నీరు ఇళ్లమధ్య పెద్ద ఎత్తున పేరుకుపోయి దుర్వాసన వస్తోందని, అన్నం కూడా తినలేకపోతున్నామని వాపోయారు. విజయవాడ నగరంలో ఉన్న ఆస్తులు అమ్ముకొని ప్రశాంతంగా ఉందామని, ఇక్కడికొస్తే కలలన్నీ కల్లలయ్యాయని చెప్పారు. భూగర్భ జలాలు సైతం నల్లగా వస్తున్నాయని, మున్సిపాలిటీకి అన్ని రకాల ఛార్జీలు చెల్లించిన తమకు తిప్పలు తప్పడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధు మాట్లాడుతూ రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉన్న తాడేపల్లిలో ఉన్న ఇబ్బందులు చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. డ్రెయినేజీ సమస్య పరిష్కారం కోసం అన్ని పార్టీలూ ముందుకు రావాలని, ప్రజలు సైతం తమ పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలని, స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి లోకేష్‌ను కదుద్దామని చెప్పారు. ఇదిలా ఉండగా డ్రెయినేజీ సమస్య పరిష్కారం కోసం సాగే కార్యక్రమాల్లో తాము భాగస్వాములు అవుతామని తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని విఆర్ అపార్ట్మెంట్ వాసులు చెప్పారు. అపార్టుమెంటులోని వారితో బిఎస్సి శివారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా మధు మాట్లాడుతూ తాడేపల్లిలో తీవ్ర సమస్యగా ఉన్న మురుగు, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి లోకేష్ అపార్ట్మెంట్ వాసులకు హామీనిచ్చి సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. ఇదిలా ఉండగా గుండిమెడ గ్రామంలోనూ ప్రజాసంఘాల నాయకులతో కలిసి మధు పర్యటించారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేనందున ఎక్కడి మురుగునీరు అక్కడే నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. గ్రీన్ పార్క్ వద్ద డ్రెయినేజీ పొంగి, పొలాలలో



పారుతుండడం వల్ల పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.విలీన గ్రామాల్లో పన్నులు పెంచిన అధికారులు పారిశుధ్యాన్ని మాత్రం విస్మరించారని అన్నారు. మురుగు నీరు బయటకు పోయే దారి లేక ఎక్కడిక్కడే నిలిచి దుర్వాసనతోపాటు దోమలు వ్యాపించి జనం రోగాలబారిన పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం చెబుతున్న స్వచ్ఛత ఇక్కడ కనిపించడం లేదని విమర్శించారు. కార్యక్రమాల్లో ఎమ్‌టిఎంసి మురుగు నివారణ కమిటీ నాయకులు జొన్నవిత్తుల శేషయ్య, వై.నేతాజీ, బి.వెంకటేశ్వర్లు, జొన్న శివశంకరరావు, పి.కృష్ణ, కె.కరుణాకర్‌రావు, వి.దుర్గారావు, ప్రభాకర్, సిహెచ్ భుజంగరావు, డివి భాస్కర్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, బాష, ఎస్.గిరిజ, డి.వెంకటరెడ్డి, వై.బర్నబాస్, సి.శివరామిరెడ్డి, నాగపోగు విజయరాజు, బి.సంసోను, వి.భారతి, విఆర్ అపార్ట్మెంట్ వాసులు ఎం.బోస్ రెడ్డి, బి.నాగిరెడ్డి, లక్ష్మణరావు, సుబ్బారావు, రమణ రాజు, డి.ఉమామహేశ్వరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్

అంబేద్కర్ కోనసీమ జిల్లా :మార్చి 25 నివాస్ న్యూస్ ప్రతినిధి రావులపాలెంలో తల్లిదండ్రులను గౌరవించాలి అనే సంప్రదాయాన్ని విద్యార్థులకు అవగాహన కలిగే కార్యక్రమం ఫ్యామిలీ ఫెస్ట్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జరిగింది. పాఠశాలప్రధానోపాధ్యాయులు జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి కాళ్ళు కడిగి తమకు తల్లిదండ్రులపై ఉన్న గౌరవాన్ని వ్యక్తపరిచారు.నాణ్యమైన విద్యతో పాటు పిల్లలు నైతిక విలువలు నేర్పటంలో శ్రీ చైతన్య పాఠశాల ఎల్లప్పుడు కృషి చేస్తుందని పాఠశాల




ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగామాట్లాడారు.విద్యార్థులకు తల్లిదండ్రులపైన పెద్దల పైన గౌరవం పెంపొందించాలని ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలోఅకాడమిక్ డీన్ కె.ప్రసాద్ ,సి ఇంఛార్జ్ వై ఎస్ యన్ మూర్తి,టెన్త్ఇంఛార్జ్సతీష్,ప్రైమరీ ఇంచార్జీ కుమారీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జి రాజేశ్వరి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏపీఎంను సస్పెండ్ చేయాలి

బనగానపల్లె (నంద్యాల) :నివాస్ న్యూస్ ప్రతినిధి పొదుపు మహిళలు మహిళా వివో ఎ ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న బనగానపల్లె డి ఆర్ డి ఏ వెలుగు ఏపిఎం శ్రీనివాసులను సస్పెండ్ చేయాలని వివోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని డిఆర్డిఏ వెలుగు కార్యాలయం ముందు పొదుపు మహిళలు, వివోఏ లు సిఐటియు ఆధ్వర్యంలో ఏపీఎం శ్రీనివాసులను సస్పెండ్ చేయాలని, వివో ఏల అక్రమ తొలగింపులను ఆపాలని ధర్నా నిర్వహించారు. డి ఆర్ డి ఏ వెలుగు జిల్లా పిడి శ్రీధర్ రెడ్డి ధర్నా వద్దకు వచ్చి ఏపీఎంపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని, వివో ఎ ల తొలగింపు పై విచారణ చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వివోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ బనగానపల్లె ఏపిఎం శ్రీనివాసులు పొదుపు మహిళలు, మహిళ వివోఏల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మహిళల కార్యాలయంలో పనిచేసే అధికారులు మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాల్సింది పోయి అసభ్యంగా ప్రవర్తిస్తూ వెకిలి చేష్టలు చేస్తున్నారని తెలిపారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏపిఎం కు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వత్తాసు పలకడం దారుణం అన్నారు. పొదుపు మహిళలు, మహిళా వివో ఏల అప్పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఏపీఎం శ్రీనివాసులను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామ ఐక్య సంఘాలలో ఎలాంటి తీర్మానాలు లేకుండా, గ్రామ ఐక్య సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల సమైక్య లో తీర్మానం చేసి ఏపీఎం వివోఏలను అక్రమంగా తొలగిస్తున్నారని విమర్శించారు. నిబంధనలకు నీళ్లు వదిలి వివో ఏ లను అక్రమంగా తొలగిస్తున్నారని తెలిపారు. అక్రమంగా తొలగించిన వివోఏలను వెంటనే విధుల్లోనికి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



పొదుపు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏపీఎంపై జిల్లా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, అక్రమంగా వివోఏలను తొలగిస్తున్నారని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏపీఎంకు జిల్లా అధికారులు వత్తాసు పలకడం సమంజసం కాదన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఏపీఎంను విధులు నుండి తొలగించి అక్రమంగా తొలగించిన వారిని తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, వివో ఏల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమన్న తిరుపతయ్య బనగానపల్లె డివిజన్ ప్రధాన కార్యదర్శి జే వి సుబ్బయ్య, సిఐటియు నాయకులు, వివోఏలు గౌసియా, కుమారి, మధు ,సాయి, నాగలక్ష్మి వివో ఏలు, గ్రామైక్య సంఘం లీడర్లు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసిన వారిని కఠినంగా శిక్షించండి.

రాజమహేంద్రవరంమార్చి 25నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లా గోపాలపురం నియోజకవర్గం లోని నల్లజర్ల మండలం దూబచర్ గ్రామంలో గాంధీ కాలని లో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తూర్పుగోదావరి బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దున్న సుమన్ బాబు అన్నారు ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేయటం ఏంటి అనేదానిపై పూర్తిగా నిజ నిజాలను బయటపెట్టే విధంగా దర్యాప్తు చేయాలి అని అన్నారు దేశంలో బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని కులాలు కూడా అంబేద్కర్ ని ఆరాధిస్తున్నారు ఇలాంటి సందర్భాల్లో మరి చెప్పులు దండ వేయటం సమాజంలో సిగ్గు చేటు అని ప్రభుత్వాలు ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని చట్టాలు కూడా విగ్రహాల జోలికి వస్తే చాలా తీవ్ర పరిణామాలు ఉండేలా చట్టాల సవరణలు చేయాలని విగ్రహానికి చెప్పులు దండ వేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని అన్నారు.



# పెద్దాపురం మరిడమ్మ వారి హుండి లెక్కింపు

మార్చి 25 నివాస్ న్యూస్ ప్రతినిధి మరిడమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్, సహాయ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేపట్టారు. 97 రోజులకు గాను అమ్మవారికి వివిధ సేవల రూపంలో రూ.4,61,845, అన్నదాన హుండి ద్వారా రూ.43,069 ఆదాయం లభించినట్లు ఆలయ పరిపాలన అధికారిని సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి తెలిపారు. హుండీల ఆదాయంతో భక్తుల విరాళాలు తో ఆలయాభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అర్చకులు విజయ్, నాని, వేద పండితులు భక్తులు పాల్గొన్నారు.



# బౌద్ధమత ప్రతినిధులతో అమరావతిలో పర్యటించిన ఎమ్మెల్యే





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి భౌద్ధ మత ప్రతినిధులతో కలిసి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్అమరావతిలోపర్యటించారు.బుద్ధుని విగ్రహం,మ్యూజియాన్ని జపాన్ కు చెందిన బౌద్ధ మత ప్రతినిధులు మంగళవారం సందర్శించారు .అమరావతిలోని బుద్ధుని విగ్రహం, మ్యూజియం అభివృద్ధిపైబౌద్ధమతప్రతినిధులతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చర్చించారు.శాంతికి ప్రతి రూపమైన బౌద్ధ ధర్మం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డానియల్ ఎంపీడీవో పార్వతి టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: మద్దిరాల గంగాధర్



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామ పంచాయతీ కార్యాలయం రామలింగేశ్వర స్వామి శివాలయం ఆవరణము నందు అమరావతి మండల నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ పాల్గొన్నారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయీబ్రాహ్మణ మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా సెలూన్ షాపులు ఉన్న ప్రతి ఒక్క నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడం హర్షణీయమన్నారు. నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కి 150 కోట్లు నిధులు కేటాయించారు. ఆదరణ పథకం క్రింద కేటాయించిన 1000కోట్ల బడ్జెట్లో నాయిబ్రాహ్మణులకు వృత్తిపరమైన పనిముట్లు అందించడం జరుగుతుందని అన్నారు. నాయిబ్రాహ్మణ సామజిక వర్గానికి చెందిన వారిని ప్రతీ దేవాలయ ట్రస్ట్ బోర్డులో సభ్యులుగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. నాయిబ్రాహ్మణుల మ్యానిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం, మన అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తారని అన్నారు. కావున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కి, తెలుగుదేశం పార్టీ యువనాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయులు, భాష్యం ప్రవీణ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో నాదెండ్ల నాగమల్లేశ్వరరావు తుళ్లూరి కోటేశ్వరరావు చింతపల్లి శివప్రసాద్ చాముండేశ్వరి మంగళగిరి వెంకటేశ్వర్లు రఘురామయ్య హనుమంతరావు నాగరాజు సాంబశివరావు వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు సుబ్బారావు పెద్ద కేశవులు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# అవిశ్వాస లేఖాస్త్రం.. అసమ్మతికి ఆజ్యం..!




అనంతపురం :నివాస్ న్యూస్ ప్రతినిధి అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్‌పై అవిశ్వాస లేఖాస్త్రం అంశం ఆ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇందుకు ప్రయత్నించిన వారిపై సస్పెన్షన్ వేటు వేసేందుకు రంగం సిద్ధమవగా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో దానిని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆ పార్టీలో చర్చసాగుతోంది. అసమ్మతి కార్పొరేటర్ల లేఖాస్త్రం బెడిసి కొట్టడంతో వారు అధిష్టానం వద్దకు రెండు రోజుల క్రితం వెళ్లారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నందున మేయర్‌ను మార్చే ఎలాంటి పనులూ చేయెద్దంటూ అధిష్టానం గట్టిగానే వారికి చెప్పింది. అదే సమయంలో అసమ్మతి కార్పోరేటర్లు అధికార టిడిపి ముఖ్యనేత అనుచరుడితో నగరంలోని ఒక ముఖ్య వైసీపీ నేత ఇంట్లో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని వైసిపి ముఖ్యనేత అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దరు అసమ్మతి కార్పొరేటర్లు టిడిపి నేతతో చర్చలు జరపటానికి సహకరించిన వైసిపి నేతపై సస్పెన్షన్ వేటు వేసేలా అధిష్టానాన్ని ఆయన కోరారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వైసిపి ఈ నిర్ణయాన్ని వెలువరించేందుకు అచితూచీ అడుగులు వేస్తోంది. అసమ్మతి కార్పొరేటర్లను వైసిపి జిల్లా ఇన్‌ఛార్జి సతీష్ రెడ్డితో సంప్రదించాలని సూచించిన అధిష్టానం సస్పెన్షన్ వేటును తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో అవిశ్వాస లేఖాస్త్రంపై సంతకాలు చేసిన వారిని దారిలో తెచ్చుకోవటానికి స్థాయిని బట్టి రూ.లక్ష నుంచి మూడు లక్షల రూపాయల వరకు డబ్బులు ఇచ్చే ప్రయత్నాలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ డబ్బుల వ్యవహారం కాస్తా బయటకు రావడంతో ఆ పార్టీలోని మిగితా కార్పొరేటర్లు కూడా తమకూ డబ్బులు ఇవ్వాలనే డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నట్లు గుసగుసలు విన్పిస్తున్నాయి. ఈ పరిణామం వైసిపికి కొత్త తలనొప్పులను తెస్తోంది. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ పీఠాన్ని ఆసరాగా చేసుకుని పావులు కదుపుతున్న ముఖ్య నేత ఆటు అసమ్మతి కార్పొరేటర్లతో పాటు మరో వైసీపీ నేతపై సస్పెన్షన్ వేటు వేయించి తన పట్టును నిలుపుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. మేయర్‌పై అవిశ్వాస లేఖాస్త్రంతో మొదలైన ఈ వ్యవహారాన్ని రచ్చ కానీయకుండా ఎలా సద్దుమణిగించాలన్న దానిపై వైసిపి దృష్టి సారించింది.

# ఫ్లైఓవర్ పైనుండి కిందికి పడిన బైక్ - ఇద్దరు విద్యార్థులు మృతి




తెలంగాణ :నివాస్ న్యూస్ ప్రతినిధి :ఫ్లైఓవర్ పై నుండి బైక్ కిందికి పడటంతో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందిన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు భద్రాద్రి కొత్తగూడెం దుమ్ముగూడెం ప్రగలపల్లి గ్రామానికి చెందిన బంటు రాజ్‌కుమార్ (20), పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనికి చెందిన అటికెటి సిద్దార్థ (21) ఓయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. ఆదివారం రాత్రి ఓయూ హాస్టల్ నుంచి బైక్‌పై విద్యానగర్‌కు వెళుతుండగా అడిక్‌మెట్ ఫ్లైఓవర్‌పై వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి కిందపడిపోయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.

# టాప్ చెయిర్ కోసమైతే ఇలా కష్టమే..!



అందం అభినయం ఉన్నా కూడా లక్ కలిసి రాని కొందరు హీరోయిన్స్ కెరీర్ లో వెనకబడుతుంటారు. అందం అభినయం ఉన్నా కూడా లక్ కలిసి రాని కొందరు హీరోయిన్స్ కెరీర్ లో వెనకబడుతుంటారు. కానీ అవన్నీ ఉన్నా కూడా సినిమాల సెలక్షన్ లో లేట్ చేస్తే ఆమెను కచ్చితంగా మాళవిక మోహనన్ అనాల్సిందే. సౌత్ లో ఇప్పటికే తన లుక్స్ తో ఆకట్టుకుంటున్న ఈ మలయాళ ముద్దుగుమ్మ క్రేజీ సినిమాలు చేస్తున్నా కూడా పెద్దగా అవకాశాలు రాబట్టుకోవట్లేదు. ఐతే ఛాన్సులు వస్తున్నా అమ్మడు చేయట్లేదా లేదా నిజంగానే అవకాశాలు రావట్లేదా అన్నది తెలియదు కానీ మాళవిక తన రేంజ్ పెంచుకోలేకపోతుంది. నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్! ప్రస్తుతం సౌత్ హీరోయిన్స్ కి మంచి డిమాండ్ ఏర్పడింది. ఇక్కడ ఉన్న వారినే బాలీవుడ్ లో కూడా తీసుకుంటున్నారు. ఐతే ఈ టైం లో మాళవిక మోహనన్ ఎందుకో వెనక పడింది. అందంతో పాటు అభినయం కూడా మెప్పించేలా ఉన్నా మాళవిక తన రేంజ్ సినిమాలు మాత్రం చేయలేకపోతుంది. 2019 నుంచి ఈ ఆరేళ్లలో కేవలం ఆరు సినిమాలు మాత్రమే చేసింది మాళవిక. ప్రస్తుతం అమ్మడు రెబల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్ సినిమా చేస్తుంది. ఈ సినిమా కోసం రెండేళ్లుగా కష్టపడుతుంది అమ్మడు. ఐతే రాజా సాబ్ ఛాన్స్ అందుకున్న తర్వాత తెలుగులో మరికొన్ని ఛాన్స్ లు వచ్చాయని టాక్. ఐతే వాటిని ఎందుకో మాళవిక చేయనని అనేసిందట. ఐతే ప్రతి హీరోయిన్ తమ కెరీర్ లో టాప్ లోకి వెళ్లాలని అనుకుంటారు. మాళవికకు ఆ ఆలోచనలు ఉన్నా.. అమ్మడి టాలెంట్ కి ఆ స్కోప్ ఉన్నా కూడా ఎందుకో బజ్ క్రియేట్ చేయలేకపోతుంది. రాజా సాబ్ తో పాటుగా మాళవిక కార్తితో సర్దార్ 2 సినిమాలో కూడా నటిస్తుంది మాళవిక. తమిళంలో వరుస సినిమాలు చేస్తూ వస్తున్న అమ్మడు తెలుగులో మాత్రం ఆఫ్టర్ రాజా సాబ్ అనే చెబుతుందట. పర్ఫెక్ట్ స్టార్ మెటీరియల్ అయిన మాళవిక ఇలా ఎందుకు చేస్తుంది అన్నది ఎవరికీ తెలియదు కానీ ఆమె ఫాలోవర్స్ మాత్రం మాళవిక స్టార్ క్రేజ్ వస్తే ఎంజాయ్ చేసేలా ఉన్నారు. తమిళ్ లో పేట, మాస్టర్, మారన్, తంగలాన్ సినిమాలు చేసిన మాళవిక అక్కడ ఒక మోస్తారు క్రేజ్ తెచ్చుకోగా రాజా సాబ్ హిట్ పడితే మాత్రం అమ్మడికి మంచి క్రేజ్ వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.

# నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్!




యూత్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' మూవీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయిపోయింది. యూత్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' మూవీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయిపోయింది. నితిన్, శ్రీలీల జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహించాడు. 'భీష్మ' సినిమా తర్వాత వీరి కాంబినేషన్‌లో వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా ట్రైలర్, టీజర్, సాంగ్స్ అన్నీ సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడంతో ఈ సినిమా మీద హై బజ్ క్రియేట్ అయింది. ప్రమోషన్స్ పరంగా ఈసారి మూవీ టీమ్ కొత్త స్ట్రాటజీ ఎంచుకుంది. అంతర్జాతీయ క్రికెటర్ డేవిడ్ వార్నర్‌ను సినిమాలో గెస్ట్ రోల్‌లో చూపిస్తూ, ఓ ప్రత్యేక లుక్, చిన్న క్లిప్ ద్వారా సినిమాకు ఫుల్ అటెన్షన్ తెచ్చారు. ట్రైలర్ రిలీజ్ సమయంలోనూ వార్నర్ హాజరై సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఇదే అంశాన్ని క్యాష్ చేసుకునేలా ప్రమోషన్ ప్లాన్ చేశారు. క్రికెట్ ఫ్యాన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునేలా ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాదు, ఈ సినిమా రన్ టైమ్ రెండు గంటల 36 నిమిషాలు ఉండగా, కమర్షియల్ ఎంటర్టైనర్‌కు ఇది బాగా సరిపోతుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సార్ టాక్ ప్రకారం ఫస్ట్ హాఫ్ లో హై వోల్టేజ్ సీన్స్ తో, కామెడీ ప్రధానంగా ఉండగా, రెండో భాగంలో టర్నింగ్ పాయింట్స్, ట్విస్ట్‌లు ప్రేక్షకులను బాగా ఎంగేజ్ చేస్తాయని తెలుస్తోంది. నితిన్, వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్‌ల మధ్య వచ్చే కామెడీ ఎపిసోడ్‌లు ఆడియన్స్‌ని థియేటర్‌లో ఓ పక్క నవ్విస్తూ మరో పక్క మాస్ ఫీల్ ఇస్తాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉండనుందని ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. నితిన్ క్యారెక్టర్‌లో వేరియేషన్స్, గెటప్స్, ఎమోషన్స్, యాక్షన్, కామెడీ అన్నీ సమపాళ్లలో ఉండటంతో ఓ పక్క కమర్షియల్ సటిస్ఫాక్షన్, మరోపక్క ఫ్రెష్‌నెస్ ఉంటుందని అంటున్నారు. ఇక డేవిడ్ వార్నర్ ఎంట్రీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతను వచ్చే సన్నివేశం కాస్త అనూహ్యంగా ఉండి, ప్రేక్షకుల్లో అలర్ట్ క్రియేట్ చేసేలా ఉంటుందని టాక్. అలాగే శ్రీలీల ఈ సినిమాలో చేసిన పాత్ర, డాన్స్‌లు, కామెడీ టైమింగ్ మరోసారి ఆమె టాలెంట్‌ను హైలైట్ చేస్తాయని సమాచారం. జివి ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకి మరింత బలంగా నిలుస్తుందట. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో ట్రెండ్ అవుతున్నాయి. మొత్తంగా సెన్సార్ టాక్, ఇండస్ట్రీలో ఉన్న బజ్ ప్రకారం చూస్తే 'రాబిన్ హుడ్' సినిమా నితిన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచే అవకాశాలున్నాయన్న చర్చ బలంగా సాగుతోంది. మార్చి 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ఓపెనింగ్స్ మొదలుకొని, వసూళ్ల వరకూ ఓ రికార్డు బ్రేకింగ్ రన్‌కి సిద్ధంగా ఉందని స్పష్టమవుతోంది.

# లెజెండ్ ఆఖరి సినిమా రిలీజ్ డేట్ ఇదే..!

దళపతి విజయ్ చివరి సినిమా అవ్వడంతో ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నారు. కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. ఈ సినిమాను హెచ్. వినోద్ డైరెక్ట్ చేస్తున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే హీరోయిన్ గా నటించగా ప్రేమలు బ్యూటీ మమితా బైజు కూడా స్పెషల్ రోల్ లో నటిస్తుంది. దళపతి విజయ్ చివరి సినిమా అవ్వడంతో ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఇక లేటేస్ట్ గా ఈ సినిమా రిలీజ్ డేట్ ని ఎనౌన్స్ చేశారు మేకర్స్. దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ ను 2026 జనవరి 9న రిలీజ్ ఫిక్స్ చేశారు. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ వచ్చింది. వచ్చే సంక్రాంతికి విజయ్ సినిమా వస్తుంది. పొంగల్ రేసులో దళపతి మూవీ వచ్చేందుకు సిద్ధమైంది దళపతి విజయ్ ఎన్నో సినిమాలు సంక్రాంతికి వచ్చి సూపర్ హిట్లు కొట్టాయి. ఐతే కెరీర్ లో చివరి సినిమాను కూడా పొంగల్ కి తీసుకొస్తున్నారు. లెజెండ్ దళపతి చివరి సినిమా కాబట్టి కె.వి.ఎన్ ప్రొడక్షన్ ఈ సినిమాను దళపతి ఫ్యాన్స్ కి ఫుల్ ట్రీట్ ఇచ్చేలా చేస్తున్నారు. సినిమా బడ్జెట్ విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గట్లేదని తెలుస్తుంది. డైరెక్టర్ వినోద్ కూడా విజయ్ ఆఖరి సినిమా కాబట్టి ఈ సినిమా కొన్నేళ్ల పాటు ఫ్యాన్స్ కి గుర్తుండిపోయేలా చేసేందుకు కృషి చేస్తున్నాడు. దళపతి ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ తో ఉన్నారు.

## నివాస్ న్యూస్ సినిమా

# హీరామండి బ్యూటీ స్టన్నింగ్ లుక్



వైరల్ బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి' వెబ్ సిరీస్‌తో సంజీదా షేక్ పేరు మార్మోగింది. ఈ బ్యూటీ అద్భుతమైన అభినయం, హావభావాల గురించి యువతరంలో చర్చ సాగింది. వేశ్య పాత్రలో సంజీదా అభినయానికి వందశాతం మార్కులు వేసారు. బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. ఇంతకుముందు హృతిక్ లోను ఈ భామ నటించింది. తైష్ (2020), కాలీ ఖుహీ (2020) లాంటి చిత్రాల్లోను నటించింది. ఇది మ్యాటర్! మరోవైపు సంజీదా వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత ఫ్యాబ్ లుక్ మ్యాగజైన్ కవర్ పేజీపై తాజాగా ఈ బ్యూటీ అదిరిపోయే ఫోజులిచ్చింది. సంజీదా బోల్డ్ గా తన అందాలను ఎలివేట్ చేసింది. పర్పుల్ కలర్ డిజైనర్ ఫ్రాక్ ని ధరించిన సంజీదా.. కిల్లర్ లుక్‌తో కట్టి పడేస్తోంది. ఈ గౌన్ థై స్లిట్ ఎలివేషన్ తన ఆకర్షణను పెంచింది. ఇక తన మెడలో ఉన్న ఆ డిజైనర్ చైన్ అంతే ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని ఇంటర్నెట్ లో జోరుగా వైరల్ చేస్తున్నారు. శిష్యుడిని గురూజీ అంత భయపెట్టేస్తే ఎలా! 2024లో హీరామండితో గుర్తింపు పొందాక, 2025లో తన కెరీర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే ఉత్సాహంతో కనిపిస్తోంది.